విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక





టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు




చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 09-04-2025 | సంపుటి : 11 | సంచిక : 81 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం..

# నూతన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ..



అమరావతి: జలహారతి కార్పొరేషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టేందుకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కార్పొరేషన్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైస్ ఛైర్మన్‌గా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే సంస్థ సీఈవోగా జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా ఇతర అధికారులను నియమించింది. కంపెనీల చట్టం కింద వందశాతం ప్రత్యేక వాహక సంస్థగా దీన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.లక్షల మందికి తాగునీరు..పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 80 లక్షల మందికి తాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు. 9.14 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించొచ్చని, కొత్తగా మరో 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాకులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే 20 టీఎంసీల మేర నీటిని పరిశ్రమలకు ఇవ్వొచ్చని వెల్లడించారు.కరవు జిల్లాలకు తాగు, సాగు నీరు..ఈ ప్రాజెక్టుకు రూ.80,112 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. గోదావరి బేసిన్‌లో వృథాగా పోతున్న వరదనీటిని సద్వినియోగం చేసుకునేలా ఈ లింకు ప్రాజెక్టు నిర్మించనున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకూ నీటిని తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సాయిప్రసాద్ తెలిపారు. దీని ద్వారా దాదాపు 150 టీఎంసీల వరకూ నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని, నీటి లోటు ఉన్న జిల్లాలకు ఈ వరద జలాలను తరలించవచ్చని ఆయన చెప్పారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే రాయలసీమ జిల్లాలకు నీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా..పోలవరం- బనకచర్ల రెగ్యులేటర్‌కు కాలువలు, ఎత్తిపోతల పథకాలు, భూగర్భ పైప్ లైన్లు, సొరంగాల ద్వారా నల్లమల నుంచి నీటిని తరలించాల్సి ఉంటుందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. దీని కోసం ఓ ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. ఎస్పీవీగా బహిరంగ మార్కెట్ల నుంచి నిధులు సేకరించేందుకు అవకాశం ఉందని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు.

# అరకు కాఫీ తోటల్లో చెక్క వంతెన నిర్మాణం

## లాంఛనంగా ప్రారంభించిన డిప్యూటీ సిఎం

అరకు,ఏప్రిల్8:ఎకో టూరిజం అభివృద్ధిలో అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చెక్క వంతెన ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం



కాఫీ తోటల వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీ-డెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు- చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు- చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు- సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను పవన్ కళ్యాణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు

రాజమండ్రి, ఫిబ్రవరి 08: రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత డబుల్ ఇంజిన్ సర్కార్ పరిగెడుతోందని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్పష్టం చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో పొత్తుల విషయంలో రాజకీయ వ్యూహం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెండో సారి ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రాజమండ్రిలో సోము వీర్రాజుకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు.కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కేవలం రోజుకు నాలుగు గంటలు మాత్రమే నిద్రపోతారన్నారు. ఎవరిని ఎక్కడ నొక్కాలో బీజేపీని ఎలా పైకి తీసుకురావాలో.. అమిత్ షా నిరంతరం ఆలోచిస్తూ ఉంటారన్నారు. అయితే అమిత్ షా ఆలోచనలు దేశం కోసం, రాజకీయం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. అవినీతి రాజకీయ నేతలను మనం ఈ దేశంలో బతకనివ్వమన్నారు. ఇదే బీజేపీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మనం వైసీపీ అని అందరూ అనుకున్నారని.. కానీ గత వైసీపీ ప్రభుత్వానికి నెల నెల అప్పులు ఇప్పించామన్నారు.

# కుమారుడు హెల్త్‌పై పవన్ ఫస్ట్ రియాక్షన్..

హైదరాబాద్, ఏప్రిల్ 08: సింగపూర్‌లోని స్కూల్‌లో అగ్ని ప్రమాదం కారణంగా కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలు కావడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తొలిసారి స్పందంచారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరకు పర్యటనలో ఉండగా తనకు ఫోన్ వచ్చిందని తెలిపారు. తన కుమారుడు మార్క్ శంకర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని వివరించారు. అయితే ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని తాను ఊహించలేదని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోదీ ఆరా తీశారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సహా ఈ ఘటనపై స్పందించిన ప్రతి ఒక్కరికీ పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్ హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు,మూడు అంతస్తుల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. ఈ భవనంలో చిక్కుకున్న వారిని రెస్క్యూ సిబ్బంది రక్షించి బయటకు తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో మొత్తం 19 మంది గాయపడ్డినట్లు సమాచారం. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.అయితే చికిత్స పొందుతూన్న వారిలో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సింగపూర్ మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది.

# వక్ఫ్ చట్టం అమలులోకి.. నెక్ట్స్ జరగబోయేది ఇదే

న్యూఢిల్లీ: పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఈరోజు (ఏప్రిల్ 8) నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో




పేర్కొంది. గత వారంలో పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది.

# పవన్ కుమారుడికి ప్రమాదంపై చంద్రబాబు, లోకేష్ స్పందన



అమరావతి, ఏప్రిల్ 8: సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు పోస్ట్ చేశారు. అలాగే మంత్రి లోకేష్ కూడా పవన్ కుమారుడికి జరిగిన ప్రమాదంపై స్పందించారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.'సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు .లోకేష్ ఏమన్నారంటేడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు చదు వుకుంటున్న సింగ్‌పూర్‌లోని స్కూల్‌లో అగ్నిప్రమాదం ఘటన విని షాక్‌కు గురయ్యానన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధాకరమన్నారు. మార్క్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో పవన్ కుటుంబానికి ధైర్యం చేకూర్చాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.కాగా... పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో చదువుకుంటున్నాడు. అయితే శంకర్ చదువుతున్న స్కూల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది.

# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

### జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
### మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
### పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
### కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం

అహ్మదాబాద్,ఏప్రిల్8: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం



అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.

# సంపాదకీయం

బుధవారం 09-04-2025

## ఆవిరవుతున్న కుబేరుల సంపద

ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ దేశంలో అన్ని రంగాలపై క్రమంగా పడుతోంది. స్టాక్ మార్కెట్ నేల చూపుల విషయం కాసేపు పక్కనబెడదాం. రేపటి రోజుల ఇంకా ఎలాంటి టారిఫ్ విధిస్తారోనన్న భయం బిజినెస్‌మేన్లను వెంటాడుతోంది.అమెరికా-చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి, స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది. దీనివల్ల పెట్టుబడిదారులు రూ.20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ.31 లక్షల కోట్లు నష్టపోయారు.గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చైనా వస్తువులపై ట్రంప్ 34 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించారు. అమెరికాకు ప్రతిస్పందిస్తూ, చైనా కూడా అమెరికన్ వస్తువులపై అదే రేటుతో సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ సుంకాల యుద్ధ వాతావరణంలో హాంకాంగ్, షాంఘై స్టాక్ మార్కెట్లు క్షీణతను చూశాయి.. చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రంప్ దెబ్బకు ఒక్కరోజులో నలుగురు భారతీయుల కుబేరుల సంపద 10.3 బిలియన్ డాలర్లు క్షీణించింది. ఈ విషయాన్ని ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ వెల్లడించింది.భారతీయుల సంపన్నుల జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో ఉన్నారు ప్రముఖ వ్యాపారవేత్తలు. వారిలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, సావిత్రి జిందాల్ ఫ్యామిలీ, శివ్ నాడార్. సోమవారం స్టాక్ మార్కెట్ కుప్పకూలాయి. దాని దెబ్బకు ఆయా వ్యాపారవేత్తల సంపద ఒక్క రోజు భారీగా తగ్గింది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ స్వయంగా వెల్లడించింది. దాదాపు 10.3 బిలియన్ డాలర్ల సంపద క్షీణించినట్లు వెల్లడించింది.దేశంలో అత్యంత ధనికుడు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. ఆయన సంపద విలువ ఒక్కరోజు 3.6 బిలియన్ డాలర్లు తగ్గిపోయింది. ప్రస్తుతం ఆయన సంపద 87.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది.ఇక అదానీ గ్రూప్‌ను నడుపుతున్న గౌతమ్ అదానీ సంపదలో 3 బిలియన్ల డాలర్ల తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ఆయన నికర విలువ ఇప్పుడు 57.3 బిలియన్ల డాలర్లకు చేరింది.జిందాల్ గ్రూప్ యజమానులైన సావిత్రి జిందాల్ ఫ్యామిలీ 2.2 బిలియన్ల డాలర్లను కోల్పోయింది. ప్రస్తుతం వారి సంపద 33.9 బిలియన్ల పడిపోయింది. ప్రపంచ ధనవంతుల జాబితాలో 45వ స్థానంలో ఉన్నారు ఆమె.హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు శివ్ నాడార్ ఈ జాబితాలోకి చేరిపోయారు. సోమవారం ఒక్కరోజు ఆయన సంపద 1.5 బిలియన్ డాలర్లు నష్టాన్ని చవిచూసింది. దీంతో ఆయన సంపద విలువ ప్రస్తుతానికి 30.9 బిలయన్ల డాలర్లుగా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. దీంతో వ్యాపారవేత్తల సంపద ఆవిరైపోయింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో మాంద్యం భయాల కారణంగా పెట్టుబడిదారులు ఆలోచనలోపడ్డారు. సోమవారం రోజు బీఎస్ఈ సెన్సెక్స్ 2,200 పాయింట్లు పడిపోయింది. అటు నిఫ్టీ కూడా 700 పాయింట్లు పైగానే కోల్పోయింది. సెన్సెక్స్ బోర్డులో మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో అన్ని సూచీలకు సెగ తగిలింది.ప్రపంచ కుబేరుల పరిస్థితికి వద్దాం. 2025లో వారెన్ బఫెట్ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలాన్ మస్క్ సంపద 130 బిలియన్ డాలర్లు తగ్గి 302 బిలియన్ డాలర్లకు పడిపోయింది. జెఫ్ బెజోస్ సంపద 45.2 బిలియన్ డాలర్లు తగ్గి 193 బిలియన డాలర్లకు చేరుకుంది.మార్క్ జూకర్ బర్గ్ సంపద 28.1 బిలియన్ డాలర్లు తగ్గి 179 బిలియన్ డాలర్లు చేరింది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 18.6 బిలియన్లు తగ్గి 158 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బిల్ గేట్స్ సంపద సైతం 3.38 బిలియన్ డాలర్లు క్షీణించింది. 155 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ తెలిపింది.

# తమిళనాడే లక్ష్యంగా కమల దళం

చెన్నై, ఏప్రిల్ 8, దక్షిణాదిలో పాగా వేసేందుకు స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందులో భాగంగానే తమిళనాడులో గత కొన్నిరోజులుగా పొలిటికల్ డ్రామాకు తెరతీస్తోంది. తమిళనాడులో పాతమిత్రుడితో కలిసి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది బీజేపీ.తమిళనాడులో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే కాంగ్రెస్ సహా మిత్ర పక్షాలు కలిసి ఈసారి కూడా కూటమిగా బరిలోకి వెళ్ళాలని భావిస్తోంది. ఇక నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి తాను ఒంటరిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ముందుగా ఏఐడీఎంకేతో కలిసి పోటీ చేసి అధికార భాగస్వామ్యంతో డిప్యూటీ సీఎంగా ఉండేలా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి.. ఏపీలో టీడీపీ-జనసేన ఫార్ములా లోనే విజయ్ కూడా రాజకీయాల్లో తన ప్రయత్నాలను మొదలు పెడతారని జోరుగా చర్చ జరిగింది. అధికార ఆఓఐను గద్దెదించేందుకు పక్కా ప్రణాళికతో వెళ్తోంది.తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా మారింది.. అధికార డిఎంకె ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.. అందుకు గట్టి ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి వెళ్తేనే అది సాధ్యమని విశ్లేషకులు చెబుతుంటే.. విపక్షాల వ్యూహాలను డిఎంకె మాత్రం ఏ మాత్రం లెక్క చేయడంలేదు. బీజేపీ ఈసారి దక్షిణాన కొట్టి తీరాలన్న కసితో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. అలా బీజేపీ వేస్తున్న ఎత్తులకు డీఎంకే ఎత్తుకు పైఎత్తు వేస్తూ.. జనంలో సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ ప్రతిపక్షాలకు ఎక్కడా అందడం లేదు.తమిళనాడులో పాగా వేయాలన్న ప్రయత్నాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ వ్యూహంతో ముందుకు వెళుతోంది. అయితే ఎక్కడో తేడాగా ఉ ందన్న చర్చ జరుగుతోంది. పొత్తు కోసం ఏఐడీఎంకే నుంచి దూరమైన అందరినీ కలిపేలా బీజేపీ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. పొత్తులను సెట్ చేయడం.. మాజీ ముఖ్యమంత్రులు ఓ పన్నీర్ సెల్వం, పళనిస్వామి, శశికళను కలిపి బీజేపీ చేస్తున్న కూటమి ప్రయత్నాలకు ఏఐడీఎంకే షరతులు పెడుతోంది. అలా పెట్టె షరతుల్లో కొన్ని విషయాల్లో తగ్గుతున్నా మరి కొన్ని అంశాల్లో బీజేపీ ఏమాత్రం తగ్గడం లేదు.తమిళనాడులో ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే సహా మరి కొన్ని పార్టీలను కలిపి కూటమిగా ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలని బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్ల వరకు రాష్ట్రంలో డీఎంకేతో సమానంగా బలమైన పార్టీగా ఉన్న ఏఐడీఎంకేలో చీలికతో కాస్త బలహీన పడింది. గతంలో జయలలిత జైలుకెళ్లిన సందర్భంలో నమ్మినబంటుగా ఉన్న ఓ పన్నీరు సెల్వం పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జయలలిత నచ్చలి శశికళ కూడా పార్టీకి దూరమైంది. మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి పార్టీని లీడ్ చేస్తున్నారు. మునుపటిల పార్టీకి బాగుండాలంటే ఈ ముగ్గురు కలవాల్సిన అవసరం ఉందని భావించిన బీజేపీ అందర్నీ కలిపే ప్రయత్నం మొదలుపెట్టింది.ఇటీవల పొత్తుల విషయంపై చర్చించేందుకు ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి ఢిల్లీ వెళ్లి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలను కలిశారు. అయితే ఆ సమయంలో బీజేపీకి ఏఐడీఎంకే తరఫున పళని స్వామి కొన్ని షరతలు పెట్టినట్టు తెలుస్తోంది. అందులో ముఖ్యమైనది తమిళనాడు బీజేపీ చీఫ్ గా ఉన్న అన్నమలైను ఆ బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని విధించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల అన్నమలై పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఏఐడీఎంకే పార్టీలోకి పన్నీరు సెల్వం మళ్లీ తీసుకొచ్చే ప్రతిపాదనను కూడా ఆయన విభేదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పొత్తుల విషయమై మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రులు ఈపీఎస్-ఓపిఎస్ ఇద్దరికీ వేరువేరుగా మోదీ అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయింది. ఓపిఎస్‌కూ కూడా అపాయింట్‌మెంట్ దక్కడం పట్ల ఈపిఎస్ కినుక వహించినట్టు తెలుస్తోంది. అందుకే ప్రధానిని కలిసి ఆలోచనను విరమించుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు ప్రకటన వచ్చింది. ఎలాంటి రాజకీయ సమావేశాలు భేటీలు లేవని ఓపిఎస్ అపాయింట్‌మెంట్ కూడా రద్దు చేసినట్టు తెలుస్తోంది.ఇటీవల తమిళనాడు చీఫ్ పదవికి రాజీనామా చేసిన అన్నమలై కూడా ఒకంత అసంతృప్తితో ఉన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంలో అధ్యక్ష పదవి అనేది నాకు ఉల్లిపాయతో సమానం అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. ఓపిఎస్- టిటివి దినకర్, శశికళ పళని స్వామి అందరిని కలపాలని బీజేపీ ప్రయత్నాలకు ఈపీఎస్ సుముఖంగా లేరన్నది తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. వీటన్నింటిపై బ్యాక్ గ్రౌండ్‌లో అన్ని వర్క్‌వుట్ చేసుకున్నాక పొత్తులపై ముందుకు వెళ్లాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే మోదీ పర్యటనలు షెడ్యూల్ మార్పులు చేసి పొలిటికల్ మీటింగ్స్ అన్ని రద్దు చేసినట్లు తెలుస్తోంది. వచ్చే రెండు మూడు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు నియామకం అయ్యాక అన్ని పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత పొత్తుల విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ.

# మళ్లా ఆగిన కేబినెట్ విస్తరణ...

హైదరాబాద్, ఏప్రిల్ 8, రేపోమాపో తెలంగాణ కేబినెట్ విస్తరణ విస్తరణ జరగబోతోందన్న ప్రచారం ఊపందుకున్న వేళ? అదంతా ఉత్తిదేనన్న కొత్త ప్రచారం తెరమీదకొచ్చింది.నిజానికి పదిరోజుల ముందే.. మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం ఫైనల్ అయిపోయిందనే ముచ్చట రాజకీయవర్గాల్లో బలంగా వినిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులతో సమావేశమైన రాహుల్‌గాంధీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారనీ, ఏప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనీ.. హస్తం నేతలే లీకులిచ్చారు. కానీ, ఆ తేదీ దాటిపోయినా? కేబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి నిర్ణయమూ రాలేదు.. ప్రస్తుతం తెలంగాణ మంత్రిమండలిలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ, ఆశావహుల సంఖ్య మాత్రం అరవై ఆరుకు మించి ఉండొచ్చు. పార్టీ పెద్దలు ఎంత ప్రయత్నించినా? జిల్లా ,సామాజిక సమీకరణలు ఎంత బేరీజు వేసుకున్నా? అంతమందిని ఈ ఆరుపదవుల్లో సర్దేయడం అంత వీజీ కాదు. అందుకే, విస్తరణ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కేబినెట్‌లో స్థానం కోసం కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎక్కువగా పోటీ ఉంది. పరిస్థితి చూస్తుంటే.. ఆరు పదవుల్లో ఒకటి మాత్రమే రెడ్డి నేతకు ఇచ్చే అవకాశం ఉ ందట. దీంతో, ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ హైకమాండ్ ఉందట. నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డిలు.. బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో వీరిలో ఎవరికి ఇచ్చినా మిగితావారి అసంతృప్తిని కంట్రోల్ చేయడం కష్టసాధ్యమైన విషయం. అందుకే విస్తరణవైపు జాగ్రత్తగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ హైకమాండ్.కేబినెట్‌లో సామాజిక సమతుల్యత అనే అంశం.. ఇప్పుడు కీలకంగా మారింది. బీసీ,ఎస్సీ, ఎస్టీ సాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు? ఎవరికివారుగా హైకమాండ్‌కు లేఖలు రాస్తుండటం? మంత్రివర్గ విస్తరణను మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లపేర్లు బీసీ సామాజిక వర్గంనుంచి పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతుండగా.. మాదిగ, లంబాడా ఎమ్మెల్యేలు తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ.. మూకుమ్మడిగా కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖలు రాశారు. ప్రాంతాలవారీగా విడిపోయిన నేతలు? తమకు అవకాశం ఇవ్వాలంటూ ఢిల్లీవెళ్లి మరీ విజ్ఞాపనలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ హైదరాబాద్, రంగారెడ్డి నేతలకు కేబినెట్‌లో చోటు ఇవ్వలేదనీ.. ఈదఫా అవకాశం కల్పించాలనీ? ఖర్గేను కలిసి మరీ విజ్ఞప్తి చేశారు ఆ ప్రాంత ఎమ్మెల్యేలు. ఓవైపు లేఖలు.. మరోవైపు విజ్ఞప్తులు? ఇంకోవైపు సామాజిక లెక్కలు.. అంతకంతకూ పెరిగిపోతున్న ఆశావహులు? వెరసి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదన్న ముచ్చట వినిపిస్తోంది. అందుకే, కేబినెట్ విస్తరణను మరోసారి వాయిదా వేసినట్టు ప్రచారం జరుగుతోంది.మంత్రివర్గ విస్తరణపై జరుగుతున్న హడావుడి అంతా ఒకెత్తయితే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ మరో ఎత్తు అన్నట్టుగా మారింది. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేసిన ఈ సీనియర్ నేత.. నల్గొండ జిల్లాకు మూడో మంత్రి పదవి విషయంలో ఏవిధంగానూ స్పందించకపోవడం ఆసక్తిరేపుతోంది. దీంతో, ఆ జిల్లానుంచి భారీ స్థాయిలో ఉన్న ఆశావహుల్లో ఆందోళన మొదలైందట. ఇప్పటికే ఆ జిల్లా నుంచి రాజగోపాల్‌రెడ్డి, అద్దంకి దయాకర్, పద్మావతి, శంకర్ నాయక్, బాలూనాయక్.. ఈ రేసులో ఉన్నారు. విస్తరణలో ఒక రెడ్డినేతకు అవకాశం ఇస్తామంటూ ఇటీవల రాష్ట్రనేతలకు చెప్పిన హైకమాండ్ పెద్దలు.. ఎవరికివ్వాలో తేల్చిచెప్పాలని అడిగారట. రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయగా? కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మళ్లీ మాట్లాడుదామంటూ.. మీటింగ్‌ను ముగించారంట పెద్దలు ఉ మ్మడి వరంగల్ నుంచి దొంతి మాధవ రెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పట్టుబడుతుండగా , దొంతి మాధవరెడ్డి కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారట. ఇలా ఎవరికివారు చేస్తున్న ప్రయత్నాలతో? హైకమాండ్ కన్ఫ్యూజన్‌లో పడిపోయినట్టు తెలుస్తోంది. వేసుకున్న లెక్కలేవీ వర్కవుట్ కాకపోవడంతో.. ఎప్పటికప్పుడు నేడే విడదుల అనడం తప్ప? కేబినెట్ విస్తరణ మాత్రం కార్యరూపం దాల్చేలా కనిపించడం లేదు. మరి ఈ ఎపిసోడ్‌ను ఏఐసీసీ పెద్దలు ఎన్నాళ్లు సాగదీస్తారన్నదే ఇప్పుడు? పొలిటికల్ సస్పెన్స్‌గా మారింది.

# రజతోత్సవ సభకు అడగడుగునా అడ్డంకులు

వరంగల్, ఏప్రిల్ 8,)గులాబీ పార్టీ పెట్టి 25 ఏళ్లు అయింది. పార్టీ రజతోత్సవ సభను లక్షలాది మందితో నభూతో నభవిష్యత్ అన్న రీతిలో గ్రాండ్‌గా నిర్వహించాలనుకుంది బీఆర్ఎస్ అధిష్టానం.. ఐతే వరంగల్ గడ్డపై ప్లాన్ చేసిన భారీ బహిరంగసభపై నీలినీడలు కమ్ముకున్నాయి..ప్రభుత్వం వరంగల్‌లో తాజాగా తీసుకొచ్చిన పోలీస్ యాక్ట్ గులాబీ ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి..24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతోన్న బీఆర్ఎస్ రజతోత్సవాలకు బిగ్ ప్లాన్ చేసుకుంది.. ఏప్రిల్ 27న వరంగల్ గడ్డపై భారీ భహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు పార్టీ అధినేత కేసీఆర్.హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో 10 లక్షల మందితో రజతోత్సవ మహాసభ నిర్వహించేలా ఏర్పాట్లు మొదలుపెట్టింది ఆ పార్టీ.. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ నిర్వహిస్తున్న మొట్ట మొదటి భారీ బహిరంగ సభ కావడంతో దీనిని విజయవంతం చేసేందుకు గులాబీ శ్రేణులు రెడీ అవుతున్నాయి. భారీ బహిరంగ సభ నిర్వహణకు పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ పోలీస్ కమిషనరేట్‌లో లిఖితపూర్వకంగా అనుమతి కోరారు.. ఇంతలోనే బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ పోలీసులు షాక్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.ఃఖీూ రజతోత్సవ బహిరంగ సభ జరగనున్న వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్-30 అమల్లోకి తెచ్చారు పోలీసు అధికారులు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నెల రోజులపాటు ర్యాలీలు, సభలు, ఊరేగింపులను నిషేధిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ ఉత్తర్వులు ఈ నెల 6 నుంచి మే 5వరకు నెల రోజుల పాటు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.. అటు సభ ఏర్పాట్లు, ఇటు జన సమీకరణపై దృష్టిసారించిన గులాబీ లీడర్లు పోలీస్ యాక్ట్‌తో అయోమయంలో పడ్డారంట.. రజతోత్సవ సభకు సమయం తక్కువగా ఉండడంతో వాట్ నెక్స్ట్ అనే విషయమై గులాబీ బాస్ కేసీఆర్ పార్టీ శ్రేణులతో సమాలోచనలు చేస్తున్నారంట.తమ పార్టీ సిల్వర్ జూబ్లీని అడ్డుకోవాలనే దురుద్ధేశ్యంతోనే పోలీస్ యాక్ట్ తీసుకొచ్చారని గుస్సా అవుతున్న బీఆర్ఎస్ న్యాయపోరాటానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.. బహిరంగ సభకు అనుమతి కోరుతూ 10 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నామని, కానీ సభను అడ్డుకోవాలన్న కుట్రతోనే పోలీస్ యాక్ట్ తీసుకొచ్చారని అంటున్న బీఆర్ఎస్ ఇదే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లనుందని సమాచారం..వరంగల్ బహిరంగ సభకు కోర్టు నుంచి కూడా సానుకూలత రాకపోతే వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి బయట సభ నిర్వహణపై అన్వేషణ మొదలుపెట్టిందట బీఆర్ఎస్.. అంతేకాదు కరీంనగర్‌లో సిల్వర్ జూబ్లీ సభ నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న కోణంలో సమాలోచనలు చేస్తున్నారట గులాబీ బాస్ కేసీఆర్.అంతే కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతమైన ఘట్ కేసర్‌లో సభ నిర్వహించే అంశాన్ని సైతం పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# భారత్ గా భారంగా ఓబేసిటీ...

ముంబై, ఏప్రిల్ 8, ఊబకాయం ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయుల సంఖ్య పెరుగుతోంది. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అయితే ఇందుకు వైద్యులు అనేక కారణాలు చెబుతున్నారు. భారత దేశంలో 2050 నాటికి భారతదేశంలో అధిక బరువుగల వారి సంఖ్య ఏకంగా 45 కోట్లకు చేరే అవకాశం ఉంది. ఈ సమస్య 15?24 ఏళ్ల యువతలోనూ, 5?14 ఏళ్ల పిల్లల్లోనూ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత భారత్ ఊబకాయ సమస్యలో మూడో స్థానంలో ఉంది. 2021 గణాంకాల ప్రకారం దేశంలో 17.6 కోట్ల మంది అధిక బరువుతో ఉన్నారు. రాబోయే కొన్నేళ్లలో అమెరికాను అధిగమించి, ప్రపంచంలో ఊబకాయుల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని లాన్సెట్ జర్నల్ తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సమస్య వేగంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ లోని ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది స్థూలకాయంతో బాధపడుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితి మన దగ్గర ప్రమాద సంకేతాలు మోగిస్తోందని అర్థం చేసుకోవాలి. జీవన శైలి, వ్యాయామం లేకపోవడం, వేళాపాల లేకుండా తినడం వంటి కారణాలు ఊబకాయానికి కారణం అంటున్నారు.

ఆహారంలో జాగ్రత్తలు ? మైండ్‌ఫుల్ ఈటింగ్ కీలకం

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఊబకాయానికి ప్రధాన పరిష్కారం 'మైండ్‌ఫుల్ ఈటింగ్'. దీని కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. ఆకలి వేసినప్పుడు మాత్రమే తినాలి. సమయం అయిందని అనవసరంగా ఆహారం తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. ఒంటరితనం, బాధ లేదా కాలక్షేపం కోసం అతిగా తినడం మానాలి. భోజన సమయంలో టీవీ, మొబైల్ వంటి పరధ్యానాలు లేకుండా, ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో శ్రద్ధగా గమనించాలి. ఆహారం రుచిని ఆస్వాదిస్తూ నెమ్మదిగా తినాలి. క్యాలరీలపై అవగాహన ఉంచాలి. ఒక పూట ఎక్కువ తీసుకుంటే, తర్వాతి పూట తగ్గించాలి. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయాన్ని అరికట్టడంలో సహాయపడతాయి.

యువత, పిల్లల్లో ఊబకాయం..

'వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్' ప్రకారం, ప్రాసెస్డ్ మరియు ప్యాక్ చేసిన ఆహారాలు యువత, పిల్లల్లో ఊబకాయానికి ప్రధాన కారణం. అదనంగా, మొబైల్ ఫోన్లు, టీవీలకు అతిగా అలవాటు పడడం, ఆటస్థలాల్లో శారీరక ఆటలు తగ్గిపోవడం కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.

ఊబకాయం అంటే ఏమిటి?

శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతే దాన్ని ఊబకాయం అంటారు. దీన్ని బాడీ మాస్ ఇండెక్స్ (ఆఓఐ) ద్వారా కొలుస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం..

18.5 కన్నా తక్కువ: తక్కువ బరువు

18.5?24.9: సాధారణ బరువు

25?29.9: అధిక బరువు

30 కన్నా ఎక్కువ: ఊబకాయం

ఊబకాయానికి కారణాలు

జన్యుపరమైన అంశాలు

అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు

శారీరక శ్రమ లేకపోవడం

వాతావరణ కారణాలు

కొన్ని ఔషధాల వాడకం

ఊబకాయం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు

అధిక బరువు ఉన్నవారికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంది:టైప్?2 మధుమేహం

అధిక రక్తపోటు

గుండె జబ్బులు

ఫ్యాటీ లివర్

మానసిక ఆరోగ్య సమస్యలు

మహిళల్లో గర్భధారణ సమస్యలు

# మే 6 నుంచి ఆర్టీసీ సమ్మె సైరన్

హైదరాబాద్, ఏప్రిల్ 8, తెలంగాణ ఆర్టీసీ సమ్మె సైరన్ మోగనుంది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు సంస్థ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్ కు ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు నోటీసుల్లో తెలిపారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు.సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ సంఘాలు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేశాయి. 2023 జనవరి 27న తొలిసారి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసులు ఇచ్చింది. యాజమాన్యం, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మరోసారి సమ్మె నోటీసులు ఇచ్చాయి కార్మిక సంఘాలు. జేఏసీగా ఏర్పడిన కార్మిక సంఘాలన్నీ 21 డిమాండ్లతో సమ్మె నోటీసులు ఇచ్చాయి.మరో నెల రోజుల్లో తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ల పరిష్కారంపై గత రెండు మూడు నెలలుగా కార్మిక సంఘాలు కోరుతున్నా.. ఆర్టీసీ యాజమాన్యం నుంచి కానీ ప్రభుత్వం నుంచి కానీ సానుకూల స్పందన రాకపోవడంతో వచ్చే నెల 6వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని జేఏసీ తీర్మానం చేసింది. ఈ క్రమంలోనే ఆర్టీసీ ఎండీకి సమ్మె నోటీసులు ఇచ్చారు. 21 డిమాండ్లలో ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభించలేదు. టీజీఎస్ఆర్టీసీలో దాదాపు 16 వేల మంది కార్మికులు రిటైర్ అయినప్పటికీ కొత్త నియామకాలు చేపట్టలేదని జేఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. దీంతో పని భారమంతా ప్రస్తుతం ఉన్న కార్మికులపైనే పడుతున్నదని ఈయూ, టీఎంయూ నాయకులు తెలిపారు. దీంతో రోజుకు 14 నుంచి 16 గంటలపాటు పనిచేయాల్సి వస్తుందన్నారు. అధిక పనిభారాన్ని తట్టుకోలేక కార్మికులు ఒత్తిడికి లోనవుతున్నారని చెప్పారు. 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్సులను ఇప్పటి వరకు పెంచలేదని, వాటిని ఉద్యోగ విరమణ సమయంలో చెల్లిస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు.మరోవైపు ఆర్టీసీ ఉద్యోగులకు నెల నెల జీతాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.వేతన సవరణ జరిగినా అరియర్స్ ఇప్పటివరకు ఇవ్వలేదని వాపోయారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బకాయిలు అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్టీసీ కార్మికులపై పని భారం పెరిగిపోయిందన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# మినాక్షి ఎంట్రీతో మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్..

హైదరాబాద్, ఏప్రిల్ 8తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పదమవుతోంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్శిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిందని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటికల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మినాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మీనాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట.భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమీవేశాలు నిర్వహించిన మీనాక్షీ నటరాజన్ దీనిపై అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమయ్యారట.ఇంతవరకు బాగానే ఉన్నా..మీనాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మీనాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం? అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మీనాక్షీ ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్థతపై అధిష్టానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్ధతిలో తాము డీల్ చేయలేకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు.అయితే మీనాక్షీ నటరాజన్..అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.మొత్తానికి భూముల వ్యవహారంలో అధిష్టాన దూతగా మీనాక్షి నటరాజన్ ఎంట్రీతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందన్న చర్చ పార్టీ వర్గాల్లోనే ప్రభుత్వంలోనూ చర్చ నడుస్తోంది. పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గాంధీ భవన్ కు పరిమితం కాకుండా సెక్రెటరియేట్ వరకు వచ్చారంటే ప్రభుత్వ సమర్థతపై నమ్మకంలేకనా? లేదంటే తమ పాలనపై ఢిల్లీ పెద్దలకు అనుమానమా అనే ఆందోళన మంత్రుల్లో కనిపిస్తోందంట.. మరి ఈ విషయం ఎటు నుంచి ఎటు వెళ్తుందో చూడాలి..రాహుల్ ఆరామరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా కంచ గచ్చిబౌలి భూముల రచ్చను రాహుల్ గాంధీకి చేరవేశారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేయగా.. హరీశ్‌రావు నేరుగా రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. ఈ పరిణామాలతో కంచ గచ్చిబౌలి భూవివాదం ఢిల్లీ ఏఐసీసీ భవనాన్ని టచ్ చేసింది.అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు నేరుగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారట. హెచ్‌సీయూతో రాహుల్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫోన్ చేసి విషయంపై ఆరా తీశారట. రాహుల్ గాంధీ ఆదేశాలతో మీనాక్షి వెంటనే హైదరాబాద్‌కు వచ్చి మంత్రుల దగ్గర ఆ వివరాలు సేకరించారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వాస్తవానికి ఏప్రిల్ 16న హైదరాబాద్ వచ్చేందుకు షెడ్యూల్ ప్రిపేర్ చేసుకున్నారు. కానీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఆగమేఘాల మీద మీనాక్షి శుక్రవారం రాత్రే మధ్యప్రదేశ్ నుంచి రైల్లో బయలుదేరి హైదరాబాద్ వచ్చారు. శనివారం మీనాక్షి నటరాజన్ మౌనవ్రతం ఉన్నా.. తెలంగాణ సచివాలయంలో మంత్రులతో సమావేశమయ్యారు. హెచ్‌సీయూ భూముల విషయంలో ఏం జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేంటి? హెచ్‌సీయూ విద్యార్థుల వాదన ఏంటి? ఇలా అన్ని వివరాలను సేకరించారు మీనాక్షి నజరాజన్.

# బీజేపీ బాస్ గా డీకే అరుణ..?

హైదరాబాద్, ఏప్రిల్ 8,బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురళీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట.దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు



అయితేనే పార్టీని సమర్థవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట . డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట.దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట. డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే మిగతా నేతలు ఎవరూ వ్యతిరేకించరన్న చర్చ సైతం రాష్ట్ర కార్యాలయంలో సాగుతోందంట.డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అంశంలో పార్టీ అంతర్గత అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా ఆమెకు కలిసి వస్తున్నాయట. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, అక్కడ నుంచి కాంగ్రెస్ కు చెక్ పెట్టి మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలవడం డీకే అరుణకు కలిసి వస్తుందట. కాంగ్రెస్ హోల్డ్ లో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట.అనుకుంటే ఫ్లోర్ లీడర్ గా ఉన్న మహేశ్వర్ రెడ్డిని పక్కన పెట్టి బీజేపీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేగా ఉన్న పాయల్ శంకర్ ను నియమించే అవకాశాలు ఉన్నట్టు చర్చ సాగుతోంది. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం ద్వారా మహిళలను సైతం ఆకట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు చర్చ సాగుతోంది. మరి జాతీయ నాయకత్వం డీకే అరుణను అధ్యక్షురాలిగా నియమించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఏప్రిల్ చివరి నాటికి ఇంటర్ రిజల్ట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 8,తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (టీజీబీఐఈ).. 2025 సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఏప్రిల్ చివరి నాటికి విడుదల చేసే అవకాశం ఉంది. మొత్తం 9 లక్షల 96 వేల 971 మంది పరీక్షలు రాశారు. వారు, వారి తల్లిదండ్రులు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.ఫస్ట్, సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ బిబఎతివ.ఞణణ.ణనీల.తిని ద్వారా తెలుసుకోవచ్చు. ఫలితాలు ప్రకటించాక.. థర్డ్ పార్టీ ఏజెన్సీలు కూడా ఫలితాలను అందుబాటులో ఉంచుతాయి. గత సంవత్సరం ఇంటర్ ఫలితాలను ఏప్రిల్ 24న ప్రకటించారు. 2023కి సంబంధించి ఫలితాలు మే 9న విడుదలయ్యాయి. 2022లో జూన్ 28న ఫలితాలను ప్రకటించారు. అదేవిధంగా 2021లో కూడా జూన్ 28న ఫలితాలను విడుదల చేశారు. 2020లో జూన్ 18న ప్రకటించారు.ఫస్ట్ సెకెండ్ ఇయర్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ బిబఎతివ.ఞణణ.ణనీల.తిని ఓపెన్ చేయాలి.ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్, బ్రిడ్జ్ కోర్స్ లింకులు కనిపిస్తాయి. దాని పక్కనే రిజల్ట్స్ లింక్ ఉంటుంది3.రిజల్ట్స్ లింక్‌పై క్లిక్ చేయాలి. రిజల్ట్ ఇయర్, ఫస్ట్ లేదా సెకండ్ ఇయర్ సెలెక్ట్ చేసుకోవాలి.క్యాటగిరీ, ఎగ్జామినేషన్ టైప్ సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయాలి. గెట్ మెమోపై క్లిక్ చేసి.. ఫలితాలను చూసుకోవచ్చు..పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఫలితాలు ఓపెన్ అవుతాయి. భవిష్యత్తు అవసరాల కోసం దాన్ని ప్రింట్ తీసుకోవాలి.35 శాతం సాధించాలి..ఇంటర్మీడియట్ పరీక్షలు 2025లో ఉత్తీర్ణత సాధించడానికి.. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో కనీసం 35 శాతం మార్కులు సాధించాలి. మొత్తం మీద 35 శాతం మార్కులు సాధించిన వారు ఉత్తీర్ణులుగా పరిగణించబడతారు. ఫలితాలపై సంతృప్తి చెందని విద్యార్థులు రీ వాల్యూయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.ఫలితాల విడుదల తర్వాత, మూల్యాంకనం లేదా మార్కుల విషయంలో విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే.. వారు ఇంటర్ బోర్డును సంప్రదించవచ్చు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చ్ 5 నుంచి 24 వరకు జరగగా, రెండవ సంవత్సరం పరీక్షలు మార్చ్ 6 నుంచి 25 వరకూ జరిగాయి.

# ఐదు లక్షల్లో ఇందిరమ్మ ఇళ్లు...

కరీంనగర్, ఏప్రిల్ 8, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలే నిరుపేదల స్వంత ఇంటి కళను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పించే పనిలో నిమగ్నమైంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పనులను వేగవంతం అయ్యాయి. లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులు శరవేగంగా పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అందులో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ లో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 418 చదరపు అడుగుల్లో ఐదు లక్షల వ్యయంతో సింగిల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, లోపల బయట బాత్ రూమ్ ల సౌకర్యంతో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మించారు. త్వరలో వీటిని ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. మోడల్ ఇందిరమ్మ ఇల్లును చూపించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ళను పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది. అయితే పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నిలువ నీడలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టే బాధ్యత ప్రభుత్వం చేపట్టింది.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పునాదులు తీయగా మరికొన్ని గ్రామాల్లో లెంటల్ లేవల్ వరకు నిర్మాణం జరిగింది. అయితే లబ్ధిదారులందరు శరవేగంగా పనులు చేపట్టేందుకు ప్రతి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షా 48 వేల 471 దరఖాస్తులు చేసుకున్నారు.వారందరికీ ఒకేసారి ఇల్లు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తొలి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాల్లో 2027ఇల్లు మంజూరు చేశారు. అవి త్వరితగతిన నిర్మాణం చేపట్టి పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ప్రస్తుతం అన్నింటి ధరలు పెరిగిన నేపథ్యంలో ఐదు లక్షలతో సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం కష్టమే అంటున్నారు అధికారులు. అయినా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకోవడంతో ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో సింగిల్ బెడ్ రూమ్ హాల్ కిచెన్ లోపల బయట బాత్ రూమ్ లతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కరీంనగర్ జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిఎం గంగాధర్ స్పష్టం చేశారు.పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక మోడల్ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మరో 15 రోజుల్లో కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ఐదు లక్షల వ్యయంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడం నిరుపేదలకు నిజంగా వరంలాంటిదేనని తెలిపారు.

# ఉత్తర తెలంగాణకు మరిన్ని మౌలిక సౌకర్యాలు

అదిలాబాద్, ఏప్రిల్ 8, హైదరాబాద్ నగరం నుండి ఉత్తర తెలంగాణ జిల్లాలకు రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఔటర్‌రింగ్ రోడ్డు వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూసేకరణ సమస్యలు ఇంకా వీడడం లేదు.ఈ కీలకమైన ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా ప్రైవేటు ఆస్తుల సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ.. రక్షణ శాఖ భూముల బదలాయింపు ప్రక్రియలో జరుగుతున్న జాప్యం ప్రాజెక్టు పురోగతికి అడ్డంకిగా మారింది. కేంద్ర ప్రభుత్వం నుండి సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ.. భూమిని హెచ్‌ఎండీఏకు అప్పగించే విషయంలో ఇంకా స్పష్టత రాకపోవడంతో టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ భూసేకరణ ప్రక్రియ పూర్తిగా పూర్తయితేనే టెండర్లు పిలిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)కు అవకాశం లభిస్తుంది.ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీఫాం వరకు 5.4 కిలోమీటర్ల పొడవైన ఒక ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట అవుటర్ రింగ్ రోడ్డు ఇంటర్‌ఛేంజ్ వరకు 18.10 కిలోమీటర్ల మేర మరో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం ఏడాది క్రితమే శంకుస్థాపన చేసింది. శామీర్‌పేట కారిడార్ ప్రాజెక్టు కోసం సుమారు 197 ఎకరాల భూమిని సేకరించాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు.అత్యధికంగా, అంటే 113.48 ఎకరాల భూమి రక్షణ శాఖ నుండి సేకరించాల్సి ఉంది. రక్షణ శాఖ నుండి తీసుకునే భూమికి సమానమైన విలువ కలిగిన భూమిని మరో ప్రాంతంలో ప్రభుత్వం వారికి కేటాయించవలసి ఉంటుంది. ఇప్పటికే హెచ్‌ఎండీఏ పలు ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను రక్షణ శాఖకు ప్రతిపాదించింది. ఈ భూమి గుర్తింపు మరియు బదిలీ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం కారణంగా ప్రాజెక్టు యొక్క మిగిలిన పనులు కూడా నెమ్మదిగా సాగుతున్నాయి.అంతేకాకుండా.. రక్షణ శాఖకు చెందిన భూముల్లో ఒకచోట 5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం కలిగిన తాగునీటి సరఫరా రిజర్వాయర్ .. మరొక చోట 2.5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌తో పాటు కొన్ని భవనాలు కూడా ఉన్నాయి. ఈ రిజర్వాయర్‌లకు, భవనాలకు ప్రత్యామ్నాయంగా వేరే చోట స్థలం కేటాయించి అక్కడ కొత్త రిజర్వాయర్‌లు.. భవనాలు నిర్మించి రక్షణ శాఖకు అప్పగించవలసి ఉంటుంది. ఈ సంక్లిష్టమైన ప్రక్రియ మొత్తం పూర్తయితేనే రక్షణ శాఖ నుండి ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో గ్రీన్‌సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని ఒక ఉన్నతాధికారి తెలిపారు. ఈ ప్రక్రియకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు భూసేకరణ కోసం మొత్తం సుమారు రూ. 3619 కోట్లు ఖర్చు చేయనున్నారు.ప్యారడైజ్ నుంచి డెయిరీఫాం వరకు నిర్మించనున్న 5.4 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ కోసం హెచ్‌ఎండీఏ ఇప్పటికే టెండర్లను ఆహ్వానించింది. ఈ టెండర్లను ఎలక్ట్రానిక్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో పిలిచారు. ఈ నెల 15వ తేదీన ఈ టెండర్లను తెరవనున్నారు. మొదట.. సాంకేతిక అర్హతలు కలిగిన సంస్థల బిడ్‌లను పరిశీలిస్తారు.ఆ తర్వాత అర్హత సాధించిన సంస్థల ధరల బిడ్‌లను తెరుస్తారు. అత్యల్ప ధరకు కోట్ చేసిన సంస్థ ఎల్1గా నిలిచి ఈ ప్రాజెక్టు పనులను దక్కించుకుంటుంది. ఈ కారిడార్ అందుబాటులోకి వస్తే.. 44వ జాతీయ రహదారిలో మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయి.

# దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 199 ఎకరాల్లో ఎలాంటి సౌకర్యాలంటే..48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు.వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

# నిర్లక్ష్యం అతివేగంగా డ్రైవింగ్ చేసిన లారీ డ్రైవర్

## ఘటనలో హోం గార్డ్ మృతి

## మియాపూర్ పరిధిలో సంఘటన

హైదరాబాద్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారికోసం స్పెషల్ డ్రైవ్ చేస్తున్న పోలీసులపైకి లారీ దూసుకొచ్చింది. విధినిర్వహణలో ఉన్న పోలీసులపై డ్రైవర్ లారీరని ఎక్కించాడు. ఈ సంఘటనలో ఇద్దరు పోలీసులకు హోం గార్డుకి గాయాలు అయ్యాయి. మియాపూర్ లో ఘటన జరిగింది. క్షతగాత్రులను ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ హోంగార్డు మృతి చెందాడు. ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ

ఏలూరు, ఏప్రిల్ 8, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న కీలక నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా దిగుమతులపై సుంకాలను 3% నుండి 26% వరకు పెంచడంతో, ఏపీ నుంచి ఎగుమతి అయ్యే వనామీ రొయ్యల ధర ఒక్కసారిగా పడిపోయింది. దీని ప్రభావంతో రూ. లక్ష విలువైన రొయ్యలు ఇప్పుడు లక్షా 26 వేలు ఖర్చవుతుండగా, రవాణా, ప్యాకింగ్ తో కలిపి మొత్తం ఖర్చు 50% పెరిగిపోయింది.ఇక ఎగుమతి దారులు ధరలు కేజీకి రూ. 30 నుంచి 50 వరకు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో 100 కౌంట్ రొయ్య ధర రూ. 250 ఉండగా, ఇప్పుడు అది రూ. 210కి పడిపోయింది. ఈ నెల 9వ తేదీ నుంచి అమెరికా సుంకం అమల్లోకి రానుంది. ఏటా ఏపీ నుంచి 17.2 లక్షల టన్నుల వనామీ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతుండగా, ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రోజుకు 2 వేల టన్నులు వెళ్తున్నాయి.రైతుల ఆందోళనల నేపథ్యంలో, సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. రొయ్యలపై సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మత్స్యరంగం ఏపీ జీడీపీలో 11% వాటాతో కీలకంగా ఉందని, ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా ఉండాలని ఆయన లేఖలో వివరించారు. అధిక సుంకాల వల్ల విదేశీ ఆర్డర్లు రద్దవుతుండటంతో పాటు, గిడ్డంగుల్లో నిల్వ స్థలాలు కూడా లేవని ఆయన వెల్లడించారు.ఇక కేంద్రం ఆక్వా రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ భరోసా ఇచ్చారు. అయితే, రైతులు ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వ్యాపారవర్గాలే ధరలు కుదించే సిండికేట్‌గా మారారని ఆరోపిస్తూ, రైతులకు అండగా పోరాడతామని స్పష్టం చేశారు.ప్రభుత్వమే దోచుకుంటుంది...ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- రూ.210కి పడిపోయిందని చెప్పారు.చంద్రబాబు నాయుడు ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు?ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200–210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుతింటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించుకుంటోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే.ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం.కొవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నాసరే రేట్లు తగ్గడంలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. ఇప్పుడు ఆర్బీకే వ్యవస్థను నాశనం చేసి, అత్యధికంగా ఆర్జిస్తున్న రంగాన్ని దెబ్బతీస్తున్నారు.చంద్రబాబు.. ఇప్పటికైనా కళ్లు తెరవండి. వెంటనే రొయ్యలకు ధరలు ప్రకటించి, ధరల పతనాన్ని అడ్డుకోండి. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి.

## మళ్లీ వైసీపీ అదే...గోల

తిరుపతి ఏప్రిల్ 8,2024 ఎన్నికల టైమ్ లో వైసీపీ ప్రచారంలో చాలా చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ బొమ్మలు తయారు చేయించి, వాటిని జనంతో కొట్టించేలా, కొట్టి వారు ఆనందించేలా చేశారు. ఆ ముగ్గురి బొమ్మలతో రకరకాల ప్రచారాలు చేశారు. జనం ఇలాంటి జిమ్మిక్కులకు ఆకర్షితులయ్యారా, అసలు అలాంటి ప్రచారాన్ని నమ్మారా అనేది ఎన్నికల ఫలితాలతో తేలిపోయింది. ఫలితాలు తేడాగా వచ్చినా వైసీపీలో మార్పు రాలేదనడానికి తాజా ఉదాహరణలే నిదర్శనం.వైసీపీ మారలేదు, మారాలనుకోవట్లేదు. తాజాగా తిరుపతిలో వైసీపీ వాళ్లు ఓ వీధినాటకం వేశారు. ఆ పార్టీ యువనేత భూమన అభినయ్ రెడ్డి దీనికి కర్త, కర్మ, క్రియ. చంద్రబాబు, లోకేష్, పవన్ పాత్రలను సృష్టించి జూనియర్ ఆర్టిస్టులతో ఓ షో చేశారు. దీనికి వైసీపీ సోషల్ మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఇలాంటివాటిని జనం ఆసక్తిగా చూస్తారేమో కానీ, దీనివల్ల పార్టీకి ఏమేరకు ప్రయోజనం ఉంటుందనేది వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.కూటమి ప్రభుత్వంలో పెరిగిన విద్యుత్ ధరలపై వీధినాటక ప్రదర్శన అనే పేరుతో స్కిట్లు వేశారు. విద్యుత్ దోపిడీకి గుణపాఠం చెబుతామంటూ దాదాపు ఓ 20మంది జూనియర్ ఆర్టిస్ట్ లను తీసుకొచ్చారు. వీరిలో ముగ్గురికి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పాత్రలు ఇచ్చారు. మిగతా వారు సామాన్య ప్రజలుగా నటించారు. చివరిగా కూటమి ప్రభుత్వం తమ హామీలు అమలుచేయలేదని, కరెంటు చార్జీలు పెంచి ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ తీర్మానించారు. అంతే కాదు 2029లో వైసీపీదే ఘన విజయం అని ప్రకటించారు. 2029లో వైసీపీ గెలిచి, జగన్ సీఎం అయితే ఎలా ఉంటుందనే విషయాన్ని కూడా చూపించారు.గతంలో కూడా భూమన అభినయ్ రెడ్డి వీధి నాటకాలతో తిరుపతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం లేదంటూ ఆయన కొంతమంది మహిళలను తీసుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కారు. టికెట్ అడిగిన కండక్టర్ కి గతంలో చంద్రబాబు మాట్లాడిన వీడియోలను సెల్ ఫోన్లలో చూపించారు. ఈ నిరసన ప్రదర్శనకు జనం ఆకర్షితులయ్యారే కానీ, దానివల్ల వైసీపీకి కలిగిన ప్రయోజనం ఏంటనేది తేలడంలేదు. మరి జగన్ చెప్పిన సంపూర్ణ మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు హామీల గురించి అభినయ్ రెడ్డి సమాధానం చెప్పగలరా..? ఆ ప్రశ్నలకు మాత్రం బదులు లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది పూర్తి కాలేదు. అప్పుడే ఇలా వీధి నాటకాలంటూ వారిని టార్గెట్ చేయడాన్ని ప్రజలు ఏమేరకు హర్షిస్తారో చూడాలి.ఇలాంటి జిమ్మిక్కులతోనే వైసీపీ మోసపోయింది. సిద్ధం సభలకు భారీగా జనం వచ్చారని చెప్పుకున్నారు, సభలకోసం జనం వెళ్లే సమయంలో ఐప్యాక్ టీమ్ కొంతమంది ప్రజల్ని ముందుగానే సిద్ధం చేసి కొంత డ్రామా నడిపిందనే ప్రచారం కూడా ఉంది. సామాన్యుల లాగా వారు జగన్ ని కలవాలని ఆరాటపడటం, వారిని చూసి సడన్ గా జగన్ బస్సుని ఆపడం.. ఇలాంటి వాటిని ప్రజలు ఏమాత్రం నమ్మలేదు. నమ్మలేదనడానికి సాక్ష్యం ఎన్నికల ఫలితాలే. ఇప్పుడు కూడా అలాంటి జిమ్మిక్కులపైనే వైసీపీ ఆధారపడటం విశేషం.

## జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు?

### రాత్రి గస్తీ సిబ్బంది అప్రమత్తం..

రాయచోటి, ఏప్రిల్ 8:జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు రాయచోటి పట్టణంలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాత్రిపూట పోలీసులు నిర్వహిస్తున్న గస్తీని ఆయన స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లలో, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, అలాగే శివారు ప్రాంతాల్లోని పోలీస్ పెట్రోలింగ్ బృందాలను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ గస్తీ సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాత్రి 10:30 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై ఎవరూ తిరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట రాయచోటి పట్టణ సీఐ, బి.వి.చలపతి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ ఉన్నారు.

## నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు బంద్

విజయవాడ, ఏప్రిల్ 8,ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా పడకేశాయి. ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.3500కోట్లకు చేరడంతో సేవల్ని నిలిపివేస్తున్నట్టు ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల సంఘం ఆశా ప్రకటించింది. ఆరోగ్య శ్రీ బకాయిల విడుదల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 26సార్లు లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.ఏపీలో ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో సేవల్ని నిలిపి వేస్తున్నట్టు ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల సంఘం – ఆశా గతనెలలోనే సమ్మె నోటీస్ ఇచ్చింది.కనీసం రూ.1500కోట్లు విడుదల చేస్తే కానీ సేవలు అందించలేమని తేల్చి చెప్పింది. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న బకాయిలతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించిన సేవలకు రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకున్నాయి. ఇప్పటి వరకు 26 సార్లు ప్రభుత్వానికి నిధుల విడుదల కోసం లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ స్థానంలో బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అమలు చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అందించే చికిత్సలకు ధరలు తక్కువగా ఉన్నాయని ఆస్పత్రులు అభ్యంతరం చెబుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 6 నుంచి దశల వారీగా చికిత్సలు నిలిపివేస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ ఓపీలు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సేవల్ని నిలిపివేశారు. దాదాపు మూడు నెలలుగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో అరకొరగా సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య శ్రీ సేవల్ని ట్రస్టు ద్వారా కాకుండా బీమా కంపెనీల భాగస్వామ్యంలో అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద అన్ని రకాల చికి త్సలు నిలిపివేస్తామని ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈవో రవి, అడిషనల్ సీఈవో న్ ప్రసాద్‌బాబు, ఇతర అధికారులు.. ఆషా అధ్యక్షుడు డా. విజయ్ కుమార్, కార్యదర్శి అవినాశ్ ఇతర ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే ఉన్నారు.బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ట్రస్టు ప్రతినిధులు ఆస్పత్రుల యాజమాన్యాలకు వివరించారు. తాము ప్రభుత్వానికి ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినా బిల్లుల చెల్లింపుల్లో పురోగతి లేకపోవడంతో విధిలేక సేవలను నిలిపి వేస్తున్నట్టు ఆషా కార్యదర్శి అవినాశ్ వివరించారు. తాము గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆశా తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత విడుదల చేసిన బకాయిలు కంటే నెట్వర్క్ ఆస్పత్రులు అందిం చిన వైద్య సేవల విలువ ఎక్కువగా ఉందని తెలిపింది. గతేడాది ఏప్రిల్లో చేసిన వైద్య సేవలకు ఇంత వరకూ పూర్తి చెల్లింపులు జరగలేదని పేర్కొంది.

## పశ్చిమ వైసీపీలో గ్రూపుల గోల

ఏలూరు, ఏప్రిల్ 8, ఏపీలో ఓటమి తర్వాత వైసీపీలో గ్రూపు రాజకీయాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయంట. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీని వీడి కూటమిలోకి చేరడంతో..అదే బాటలో మరికొంత మంది పయనించేందుకు రెడీగా ఉన్నారంట. తాజాగా ఏలూరు జంపింగ్ పాలిటిక్స్ తెరమీదకు వచ్చాయి.. ఇప్పటికే మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని వైసీపీని వీడి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే.అయితే ఆయన కంటే ముందే మేయర్ కార్పొరేటర్లు ఇంకా ఎందరో కీలక నేతలు పార్టీని వీడడంతో జిల్లాలో ఫ్యాన్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందట. ఇంత జరుగుతున్నా పార్టీ అధిష్టానం మాత్రం ఆందోళన చెందకుండా గతంలో ఆళ్ళనానికి కీలక అనుచరుడుగా ఉన్న మామిళ్ళపల్లి జయప్రకాష్ అలియాస్ జేపీకి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను కట్టబెట్టింది. జేపీ కూడా ఏలూరులో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.వరకు బాగానే ఉన్నా జేపీ..ఆళ్ళ నాని అనుచరుడు కావడంతో ఇక్కడే అసలు సమస్య మొదలైందట. ఆళ్లనానికి సన్నిహితంగా ఉంది ఎవరు..? తమకు అడ్డుగా ఉన్నవాళ్లు ఎవరు? పార్టీకి అవసరంలేని వారు ఎవరు అంటూ ఒక్కొక్కరిని పార్టీకి దూరం చేస్తున్నారంట వైసీపీలో ఉన్న కొందరు నేతలు. అసలే అధికారం లేక తీవ్ర నిరాశలో ఉన్న క్యాడర్ ఇప్పుడు కొత్త నేతల రాకతో మరింత కుంగిపోతున్నారని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారట.వైసీపీలో ఈ గ్రూపు రాజకీయాలతో కీలక మహిళ నేత, మాజీ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి కూడా తీవ్ర సంతృప్తిలో ఉన్నారట. కాంగ్రెస్ పార్టీలో ఆళ్ళ నానితో పాటే ఉంటూ ఆ తర్వాత వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరించిన యాదవ సామాజిక వర్గానికి ప్రతినిధిగా ఉన్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని ఇటీవల వైసీపీ అధిష్టానం సస్పెండ్ చేసింది.అయితే ఈ సస్పెన్షన్ వెనకున్నది ఎవరు..? ఆమెను పార్టీ అధిష్టానానికి దూరం చేసిందెవరు? అనే ప్రశ్నలు ఇప్పుడు ఏలూరులో పొలిటికల్ చర్చకు దారితీశాయట. ఆమెను పార్టీకి దూరం చేయడానికి కారణం గ్రూపు రాజకీయాలేననే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.కొత్త నియోజకవర్గ ఇంచార్జిగా జేపీకి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనపై కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని..తనను పార్టీకి దూరం చేసే ప్రయత్నాలు చేశారని కార్యకర్తల దగ్గర శ్రీలక్షి ఆవేదన వెల్లగక్కారట.. పార్టీలో తనకు కీలక పదవి వచ్చే సమయంలోనే ఇవన్నీ జరిగాయని.. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతుంటే సస్పెండ్ చేయడమేంటని శ్రీలక్ష్మి కొంత ఆగ్రహంగా ఉన్నారంట. ఇదిలా ఉంటే శ్రీలక్ష్మిపై యాక్షన్ ఎపిసోడ్ వెనుక ఓ మాజీ మంత్రి ఉన్నారనే చర్చ కూడా లోకల్‌గా నడుస్తోంది.మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు.. తణుకు అసెంబ్లీ నియోజకవర్గానికి గుడ్ బై చెప్పి తిరిగి ఏలూరు వచ్చేందుకు వేసుకుంటున్న ప్రణాళికల్లో భాగంగానే ఆయన సామాజిక వర్గానికి చెందిన పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని పార్టీకి దూరం చేశారని ఓ వర్గం గట్టిగా నమ్ముతుందట.ఎందుకంటే గతంలో కాంగ్రెస్ పార్టీలో కూడా వీరిద్దరూ పనిచేసిన సందర్భాలు ఉండడం..అప్పుడు ఏం జరిగిందో గాని ఇప్పుడు మాత్రం వారి వల్ల వైసీపీకి నష్టం చేకూరే ప్రమాదం తలెత్తిందన్న చర్చ జరుగుతోందట. కాంగ్రెస్ హయాంలో ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా కారుమూరి నాగేశ్వరరావు పనిచేయడం, ఆ తర్వాత పక్కనే ఉన్న దెందులూరు అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఆయన పోటీ చేసి ఓడిపోయారు.మరోవైపు నరసాపురం పార్లమెంట్లో తణుకు అసెంబ్లీ నుంచి కూడా ఆయన పోటీ చేసి రెండుసార్లు విజయం సాధించడం?దాంతో జగన్ క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికల్లో కారుమూరి నాగేశ్వరావు మరోసారి పోటీ చేసి టిడిపి అభ్యర్థి ఆరమిల్లి రాధాకృష్ణపై ఓడిపోవడంతో ఇక తణుకులో తన భవిష్యత్తు కష్టమని, ఏలూరుకు తిరిగి వచ్చేందుకు కారుమూరి నాగేశ్వరరావు ప్లాన్ వేసుకుంటున్నారని సమాచారం.

## రాజధానికి మరో .4285 కోట్లు

విజయవాడ, ఏప్రిల్ 8,ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.4285 కోట్ల నిధులు విడుదల చేసింది. రాజధాని నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులు 25 శాతం విడుదల చేసింది. ఈ నిధులకు కేంద్రం వాటా రూ.750 కోట్లు కలిపి మొత్తం రూ.4285 కోట్లు ఇచ్చింది. అమరావతిలో పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 25 శాతం నిధులు అడ్వాన్స్‌గా ఇవ్వాలని సీఆర్డీఏ కేంద్రాన్ని కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా నిధులను విడుదల చేసింది.ప్రధాని మోదీ ఏపీ రాజధాని అమరావతిలో పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ ఏప్రిల్ మూడో వారంలో ఏపీకి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటన కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్రమానికి లక్షల్లో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తుంది. వెలగపూడి సచివాలయం సమీపంలో 250 ఎకరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పనులు ప్రారంభించారు. సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభాస్థలికి చేరుకునేందుకు మొత్తం 8 మార్గాలను గుర్తించారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. అమరావతి నగరాన్ని రోడ్డు, రైలు, వాయు మార్గాల ద్వారా నేరుగా అనుసంధానించేలా, అత్యధునిక పరిజ్ఞానంతో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. అమరావతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రైల్వేస్టేషన్‌ను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నెక్కల్లు–పెదపరిమి సమీపంలో దేశంలోకెల్లా అతిపెద్ద రైల్వేస్టేషన్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కోసం ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు సుమారు 1500 ఎకరాలు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.అమరావతి రైల్వేలైన్‌ను రెండు దశలుగా చేపట్టాలని కేంద్ర రైల్వేశాఖ ఇటీవల నిర్ణయించింది. మొత్తం 56.53 కి.మీ. రైల్వేలైన్‌లో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి 27 కి.మీ. లైన్‌ను మొదటి దశగా చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కోసం రెండు నెలల్లో టెండర్లను ఆహ్వానించనున్నారు. తొలి దశలోనే దాములూరు–వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. మేర రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతారు. వచ్చే రెండు నెలల్లోగా భూసేకరణ పూర్తి చేయగలమని రైల్వే శాఖ ధీమా వ్యక్తం చేసింది. తొలిదశ పనుల కోసం సుమారు రూ.800 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. తాడికొండ మండలంలో రైల్వే లైన్ కోసం భూములిచ్చేందుకు కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో అక్కడ భూసేకరణ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది.అమరావతి రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో నగర శివారులో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. దేశంలోకెల్లా అతిపెద్ద మోడల్ రైల్వేస్టేషన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మించాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## క్షమాపణ చెప్పిన ఎమ్మెల్యే విరూపాక్షి

కర్నూలు,కర్నూలు జిల్లా ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరూపాక్షి అత్యుత్సాహం ప్రదర్శించి అడ్డంగా బుక్కయ్యారు.శ్రీరామనవమి సందర్భంగా విరూపాక్ష స్వగ్రామం చిప్పగరలోని కొండావిధలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి రాములోరి కల్యాణం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే హోదాలో విరూపాక్షి ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా విరూపాక్షి చేతికి వేద పండితులు మంగళసూత్రాన్ని ఇవ్వగా... ఎమ్మెల్యే స్వయంగా సీతమ్మ వారి మెడలో కట్టేశారు.అయితే దీనికి సంబంధించిన వీడియోల సోషల్ మీడియా వైరల్ కావడంతో హిందూ సంఘాల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఎమ్మెల్యే విరూపాక్ష వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి .దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఎమ్మెల్యే విరూపాక్ష స్పందించారు. మీడియా వేదికగా సంజాయిషీ ఇచ్చారు. తెలియక చేసిన తప్పు అని, పండితులు చెప్పిన ప్రకారం తాను చేశానని, ఉద్దేశపూర్వకంగా చేయలేదని చెప్పారు. సామాన్య భక్తుడిగానే గుడికి వచ్చారని, సీతారాముల కల్యాణం జరుగుతుండగా పండితుల సూచన మేరకు మాంగళ్యం సీతమ్మవారి మెడలో వేశానని సంజాయిషి ఇచ్చారు.ఇలా చేయడం తప్పేనని ఎమ్మెల్యే ఒప్పుకుంటూ క్షమాపణ చెబుతున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు.తన వల్ల పొరపాటు జరిగిందని...పొరపాటుకు చింతిస్తున్నానని, ఈ ఘటన ఎవరినైనా బాధ పెట్టి ఉంటే క్షమాపణలు చెబుతున్నానని ఆ వీడియోలో విరూపాక్షి చెప్పుకొచ్చారు. అయినా తాను కావాలని ఈ పని చేయలేదని, తన చేతికి మంగళసూత్రం ఇచ్చిన పండితులు చెబితేనే.. దానిని సీతమ్మ మెడలో వేశానంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

మచిలీపట్నం కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చినా నల్ల చట్టం వక్ఫ్ బోర్డు సవరణకుబిల్లుకు వ్యతిరేకంగా మచిలీపట్టణం ముస్లిం సమాజం నిరసన చేపట్టింది. వెంటనే బేషరతుగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున సుమారు 5000మందితో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో ముస్లిం సోదరులకు తోడుగా మేము వున్నాం అంటూ మద్దతుగా తెలుపుతూ హిందూ సోదరులు, క్రైస్తవ, దళిత సోదరులు పాల్గొన్నారువివిధర రాజకీయపార్టీలు మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమం లో పాల్గొని వాళ్ల సహాయాన్ని అందిస్తూ మీకు మద్దతుగా మేముంటాము అని భరోసా ఇచ్చారు

## యువకుడి అవయవ దానం

విశాఖపట్నంవిశాఖలోని ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన 22 ఏళ్ల యువకుడు ఆశిష్ చువాల్సింగ్ అవయవదానం చేయడానికి అయన కుటుంబం అంగీకరించింది. ఒడిశాలో సునాబెడా గ్రామానికి చెందిన ఆశిష్ ప్రమాదవశాత్తు అస్వస్థతకు గురికావడంతో ఈనెల రెండో తేదీన విశాఖలో ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరాడు.


వెంటిలేటర్ పై మూడు రోజులు చికిత్స పొందాడు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. బ్రెయిన్ డెడ్ ఐనట్లు వైద్యులు నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యులు ఆశిష్ అవయవాలు దానం చేసేందుకు ఒప్పుకున్నారు. ఈ యువకుడు గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, చిన్న ప్రేగు మరియు క్లోమం దానం చేశారు. దీంతో విశాఖపట్నంలోని వివిధ ప్రాంతాల్లో వాటి అవసరం వున్నవారికి పంపించారు. ఆసుపత్రి యాజమాన్యం , సిబ్బంది ఘనంగా తుదివీడ్కోలు పలికి , ఆయన ధాతృత్వం పదిమందికీ ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

# చుండ్రుతో జుట్టు ఊడిపోతుందా? అయితే ఈ హెయిర్ ప్యాక్ ట్రై చేయండి !



చుండ్రు అనేది ఒక సాధారణ సమస్య. ఇది జుట్టు కుదుళ్లపై చనిపోయిన చర్మ కణాలు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల వస్తుంది. ఇది దురద, చికాకు మరియు తెల్లటి పొలుసులుగా కనిపిస్తుంది. చుండ్రు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా పొడి చర్మం, జిడ్డు చర్మ, మలాసేజియా అనే ఫంగస్, కొన్ని చర్మ వ్యాధులు (సోరియాసిస్, తామర), కొన్ని రసాయనాలకు గురికావడం వల్ల చుండ్రు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చుండ్రు ఎక్కువైతే జుట్టు సమస్య పెరుగుతుంది. తద్వారా ఎక్కువగా జుట్టు రాలే అవకాశం ఉంది. అయితే కొన్ని రకాల హెయిర్ ప్యాక్స్ ద్వారా చుండ్రు సమస్యలను తగ్గించుకోచ్చు. కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా హెయిర్ ప్యాక్ కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా రెండూ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. చుండ్రును తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. కోడిగుడ్డు తెల్లసొన ప్రోటీన్లకు గొప్ప మూలం. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది చర్మంపై అదనపు నూనెను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా ఒక సహజమైన కండీషనర్. ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఇది చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది, ఇది చుండ్రును నివారించడంలో సహాయపడుతుంది. హెన్నాలో యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి, ఇవి చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడతాయి. 'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" హెయిర్ ప్యాక్ ఎలా తయారు చేయాలి? ఈ హెయిర్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. మీకు కావలసిందల్లా కొన్ని సాధారణ పదార్థాలు: "ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!" ఖనీలివతీవట ఃఎ1 కోడిగుడ్డు తెల్లసొన 2 టేబుల్ స్పూన్ల హెన్నా పొడి 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం (ఐచ్ఛికం) కొద్దిగా నీరు తయారీ విధానం: ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన మరియు హెన్నా పొడి వేసి బాగా కలపండి. నిమ్మరసం వేసి మళ్ళీ కలపండి. నిమ్మరసం చుండ్రును తగ్గించడంలో సహాయపడుతుంది, కానీ ఇది జుట్టును పొడిగా కూడా చేస్తుంది. కాబట్టి మీకు పొడి జుట్టు ఉంటే, నిమ్మరసం వేయకపోవడమే మంచిది. పేస్ట్ చాలా చిక్కగా ఉంటే, కొద్దిగా నీరు వేసి కలపండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు మరియు కుదుళ్లకు పట్టించండి. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో మరియు తేలికపాటి షాంపూతో కడగండి. "రాత్రుళ్ళు అసలే నిద్రపోలేకపోతున్నారా? ఇలా చేస్తే మీకు సుఖమైన నిద్ర!" ఉత్తమ ఫలితాల కోసం, వారానికి ఒకసారి ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించండి. మీకు పొడి జుట్టు ఉంటే, హెయిర్ ప్యాక్‌లో కొద్దిగా ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె వేయవచ్చు. హెయిర్ ప్యాక్ వేసుకున్న తర్వాత మీ జుట్టును కనీసం 24 గంటల వరకు షాంపూ చేయవద్దు. మీకు హెన్నా అలర్జీ ఉంటే, ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించవద్దు. ఇతర చుండ్రు నివారణలు: కోడిగుడ్డు తెల్లసొన . హెన్నా హెయిర్ ప్యాక్‌తో పాటు, చుండ్రును తగ్గించడానికి మీరు ప్రయత్నించగల అనేక ఇతర నివారణలు ఉన్నాయి. వాటిల్లో టీ ట్రీ ఆయిల్ ఒకటి. టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. మెంతులలో యాంటీ ఫంగల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. వేపలో యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ంటలవతీబితిబవఎవనిబి చుండ్రు ఒక సాధారణ సమస్య, కానీ దీనిని సులభంగా నివారించవచ్చు. పైన పేర్కొన్న నివారణలను ప్రయత్నించండి మరియు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోండి. మీకు తీవ్రమైన చుండ్రు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.


# కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!



ఆర్థరైటిస్ తో బాధపడుతున్నారా? కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు ఉన్నా పెయిన్ కిల్లర్లు వేసుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నారా? అయితే అది ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆర్థరైటిస్ ఉంటే శరీర భాగాలలో వాపు, నొప్పి దీర్ఘకాలికంగా కలుగుతుంది అనే విషయం ప్రతి ఒకరు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ ను నిర్లక్ష్యం చేయటం డేంజర్ అని తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ తో కంటి సమస్యలు ఆర్థరైటిస్ ప్రధానంగా చేతులు, కాళ్లు, మణికట్టు, పాదాలు వంటి శరీరంలోని కీళ్ళను ప్రభావితం చేస్తుందని చాలామంది భావిస్తారు. కానీ కొన్నిసార్లు ఇది కళ్ళతో సహా ఇతర శరీర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ కళ్ళను చాలా దారుణంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి సమస్యలను కూడా ఎదుర్కొంటారు. ఇది ఎముకల చివరలను కప్పి ఉంచే బంధన కణజాలాన్ని దెబ్బతీస్తుంది. "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" ఆర్థరైటిస్ తో డ్రై ఐ సమస్య ఈ బంధన కణజాలం ఎక్కువగా కొలాజిన్ అనే పదార్థంతో తయారవుతుంది. ఇక ఆర్థరైటిస్ తో బాధపడుతున్న వారు చాలామంది కళ్ళు పొడిబారుతున్న సమస్యలను ఎదుర్కొంటారు. ఇది పురుషులతో పోల్చుకుంటే మహిళల్లోనే ఎక్కువగా ఉంటుంది. దీనిని చికిత్స చేయకుండా వదిలేస్తే డ్రై ఐ సమస్య అసౌకర్యంగా ఉండటమే కాకుండా ఇన్ఫెక్షన్లు మరియు కార్నియల్ మచ్చలకు దారితీస్తుంది. ఆర్థరైటిస్ ను కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చెయ్యొద్దు ఆర్థరైటిస్ తో బాధపడే వారిలో కళ్ళ వాపు విపరీతమైన నొప్పి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఇది దృష్టి సమస్యలకు దారితీస్తుంది. తీవ్రమైన కంటినొప్పిని కలిగిస్తుంది. వెలుగును చూడలేనంత సున్నితంగా కంటిని మారుస్తుంది. కాబట్టి ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ఒక్కోసారి ఆర్థరైటిస్ కారణంగా గ్లోకోమా సమస్యతో కూడా బాధపడే ప్రమాదం ఉంటుంది. చూపు కోల్పోయే ప్రమాదం.. తస్మాత్ జాగ్రత్త కంటిపైన విపరీతమైన ఒత్తిడి పెరిగి కంటి నరాలు దెబ్బతింటాయి. ఆప్టిక్ నరాలు దెబ్బ తినడం వల్ల దృష్టి నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదం వస్తుంది. కనుక ఆర్థరైటిస్ బాధితులు కళ్ళ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. నేత్ర వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆర్థరైటిస్ ను కంట్రోల్ చేయడానికి తప్పనిసరిగా మందులు వాడాలి.

# ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!

ప్రతిరోజు మనం కచ్చితంగా స్నానం చేయాల్సిందే. ఎక్కడెక్కడో తిరిగివస్తాం. దీంతో దుమ్ము, ధూళి శరీరానికి అతుక్కుపోతాయి. చాలామంది రాత్రివేళ స్నానం చేయకుండా నిద్రపోతారు. కచ్చితంగా రెండుపూటలా స్నానం చేస్తేనే మంచి ఆరోగ్యం మన సొంతమవుతుంది. స్నానానికి సబ్బు తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. సబ్బుతోనే అందరూ స్నానం చేస్తుంటారు. ఎక్కడో మారుమూల పల్లెటూళ్లోను, ఇంకెక్కడో సున్నిపిండితో, శనగపిండితో, ఆయుర్వేద మూలికలతో తయారుచేసినవాటితో స్నానం చేసేవారు ఉంటారు. సబ్బుతో స్నానం చేయడంవల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. కలిగే నష్టాలు సబ్బు మన రోజువారి జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది చర్మాన్ని శుభ్రపరచి, బ్యాక్టీరియాను తొలగించడానికి సహాయపడుతుంది. అయితే, అతిగా సబ్బు వాడటం వల్ల చర్మం పొడిబారడం, చికాకు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చర్మం పొడిబారడం... సబ్బు చర్మంపై ఉన్న సహజ నూనెలను తొలగించడం వల్ల చర్మం పొడిబారి, దురద రావడం, చిటకలు రావడం జరుగుతుంది. చర్మం జూఊ స్థాయిలో మార్పు... సబ్బు చర్మం జూఊ స్థాయిని మారుస్తుంది. ఇది చర్మం రక్షణ కవచాన్ని దెబ్బతీసి, బ్యాక్టీరియా సంక్రమణకు దారితీస్తుంది. ఎక్జిమా, చర్మం అలర్జీలు... కొంతమందికి సబ్బులోని రసాయనాల పట్ల అలర్జీ ఉంటుంది. ఇది ఎక్జిమా, చర్మం ఎర్రబడటం, దురద వంటి సమస్యలకు దారితీస్తుంది "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" చర్మం ముడతలు పడుతుంది చర్మం



ముడతలు పడటం... అధికంగా సబ్బు వాడటం వల్ల చర్మం ముడతలు పడే ప్రక్రియ వేగంగా జరుగుతుంది. చర్మం సహజ రక్షణ కవచం దెబ్బతింటుంది... చర్మంపై ఉండే సహజ నూనెలు, బ్యాక్టీరియా చర్మాన్ని రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సబ్బు వాడటం వల్ల ఈ రక్షణ కవచం దెబ్బతింటుంది. మృదువైన సబ్బును ఎంచుకోండి... కఠినమైన సబ్బుల కంటే మృదువైన సబ్బులు చర్మానికి హాని కలిగించవు. జూఊ బ్యాలెన్స్ సబ్బును ఎంచుకోండి... చర్మం జూఊ స్థాయిని కాపాడే సబ్బులను ఎంచుకోవాలి. పారబెన్స్, సల్ఫేట్స్ లేని సబ్బులను ఎంచుకోకపోతే వీటిల్లో ఉండే రసాయనాలు చర్మానికి హాని కలిగిస్తాయి. సహజ సబ్బులను ఎంచుకోండి... ఆవాలు, వేప, కలబంద వంటి సహజ పదార్థాలతో తయారైన సబ్బులు చర్మానికి మంచివి. ఎప్పుడు సబ్బు వాడకూడదంటే.. చర్మం చాలా పొడిగా ఉన్నప్పుడు... పొడి చర్మం ఉన్నవారు రోజుకు ఒకసారి మాత్రమే సబ్బు వాడాలి. చర్మంపై ఏదైనా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు... ఇన్ఫెక్షన్ ఉన్న చర్మంపై సబ్బు వాడటం వల్ల ఇన్ఫెక్షన్ మరింత తీవ్రమవుతుంది. చర్మం చాలా సున్నితంగా ఉన్నప్పుడు... సున్నితమైన చర్మం ఉన్నవారు సబ్బు బదులు క్లెన్సర్‌లను వాడాలి. సబ్బు మన శరీరాన్ని శుభ్రపరచడానికి ఉపయోగపడుతుంది అయితే, అతిగా వాడటం వల్ల చర్మానికి హాని కలిగిస్తుంది. కాబట్టి, సబ్బును జాగ్రత్తగా ఎంచుకుని, తగిన మోతాదులో వాడాలి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, చర్మ వైద్యునిని సంప్రదించడం ఉత్తమం.


# అన్నం తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగుతున్నారా? ఇది తెలుసుకోండి!

మనిషి శరీరానికి మంచినీరు ఎంతో అవసరం. ఆహారం లేకపోయినా జీవించవచ్చుకానీ నీరు లేకుండా జీవించలేం. అందుకే మంచినీటికి అంత ప్రాధాన్యత. ఇప్పటికీ మంచినీటి కోసమే దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా నీటికోసమే యుద్ధాలు జరగబోతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కనీసం ప్రతిరోజు 8 గ్లాసుల నీరు లేదంటే 3 నుంచి 4 లీటర్ల మంచినీరు తాగుతుండాలని వైద్యులు చెబుతుంటారు. భోజనం చేసే సమయంలో ఎక్కువమంది మంచినీరు తాగుతుంటారు. అందులోను చాలా ఎక్కువగా తాగుతుంటారు. మరికొందరు తిన్న వెంటనే తాగుతారు. వాస్తవానికి ఇలా తాగకూడదు. ఈ రెండూ తప్పుడు నిర్ణయాలే. ఇలా తాగాలని ఏ వైద్యులు చెప్పేలేదు. తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగడంవల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిగురించి తెలుసుకుందాం. తినేటప్పుడు నీరు తాగితే ఏమవుతుంది? జీర్ణక్రియ మందగిస్తుంది... నీరు జీర్ణరసాలను పలుచన చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. పోషకాలు శోషణం తగ్గుతుంది... జీర్ణం సరిగా జరగకపోతే ఆహారంలోని పోషకాలు శరీరంలోకి సరిగ్గా అవసోషణ అవవు. కడుపు ఉబ్బరం, గ్యాస్... నీరు జీర్ణవ్యవస్థలోని వాయువులను పెంచి కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు దారితీస్తుంది. ఎసిడిటీ... కొంతమందికి ఎసిడిటీ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇ'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" నీరు ఎప్పుడు తాగాలంటే? భోజనానికి 30 నిమిషాల ముందు... భోజనానికి 30 నిమిషాల ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భోజనం తర్వాత 30 నిమిషాల తర్వాత... భోజనం పూర్తయిన తర్వాత కనీసం 30 నిమిషాల వ్యవధి ఉండాలి. ఆ తర్వాతే నీరు తాగాలి. కొన్ని రకాల ఆహారాలను తిన్న తర్వాత వెంటనే నీరు తాగడం వల్ల ఎక్కువ సమస్యలు ఉండవు. ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. చిన్న చిన్న సిప్స్ తీసుకోవడం మంచిది. ప్రతి ఒక్కరి శరీరం ఒకటి కాదు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఆ ప్రకారం మంచినీరు తీసుకోవాలి. అన్నం తినేటప్పుడు లేదా తిన్న వెంటనే నీరు తాగడం ఆరోగ్యకరమైన అలవాటు కాదు. జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి, పోషకాలు సరిగ్గా శోషణ అవ్వడానికి భోజనానికి ముందు



# రోజూ నాలుగు ఈ ఆకులు తినండి.. మీ ఆరోగ్యంలో గొప్ప మ్యాజిక్ చూస్తారు.!

పుదీనా ఒక సుగంధ భరితమైన, బహుళ ప్రయోజనకరమైన మొక్క దీనిని వంటలలో, టీలలో, అనేక ఇతర ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. పుదీనాలో అనేక పోషకాలు , ఔషధ గుణాలు ఉన్నాయి, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. తరచూ పుదీనాను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పుదీనా ఆరోగ్య ప్రయోజనాలు: పుదీనా జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పిని తగ్గిస్తుంది. పుదీనాలోని మెంథాల్ అనే సమ్మేళనం జీర్ణశయాంతర కండరాలను సడలించడం ద్వారా జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల వికారం, వాంతులను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రయాణ సమయంలో వచ్చే వికారం , గర్భిణీ స్త్రీలలో ఉదయం వేళ వచ్చే వికారం కోసం ఇది ఒక సహజ నివారణగా ఉపయోగపడుతుంది. పుదీనా నోటి దుర్వాసనను పోగొడుతుంది. చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అందుకే దీనిని టూత్‌పేస్ట్‌లు, మౌత్ వాష్‌లలో ఉపయోగిస్తారు. ంశ్రీబనీ ఖీవజీట "కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!" పుదీనాలోని మెంథాల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా నూనెను నుదిటిపై రాసుకుంటే తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. పుదీనా శ్వాసకోశ సమస్యలైన జలుబు, దగ్గు, ఆస్తమా మరియు బ్రోన్కైటిస్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది శ్వాసనాళాలను తెరిచి శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. పుదీనాలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పుదీనా యొక్క సువాసన ఒత్తిడిని మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా టీ తాగడం లేదా పుదీనా నూనెను ఉపయోగించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. పుదీనా చర్మానికి కూడా చాలా మంచిది. ఇది మొటిమలు, మచ్చలు మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనాలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. దీనిని తరచూ తీసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా , ఆకలిని నియంత్రించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది . కొన్ని అధ్యయనాల ప్రకారం, పుదీనా జ్ఞాపకశక్తిని , మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. "ఈ రాశులు 10 రోజుల్లో ధనవంతులవుతారు... మాట తప్పనన్న శుక్రాచార్యులు" పుదీనాను ఎలా తీసుకోవాలి? పుదీనా ఆకులను వేడి నీటిలో వేసి టీ తయారు చేసుకోవచ్చు.




# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?



పూరీ జగన్నాధ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లువుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లుగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది. రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్‌హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది. ప్రస్తుతం కేతికే చేతిలో ఒకే ఒక్క సినిమా ఉంది. అదే సింగిల్. శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న ఈ సినిమాతో అయినా కేతిక హిట్ అందుకుంటేనే కేతికకు తర్వాత సినిమా అవకాశాలు దక్కుతాయి. అందుకే సింగిల్ పైనే కేతిక తన ఆశలన్నింటినీ పెట్టుకుంది. మరి సింగిల్ సినిమా కేతిక ఆశలను ఏ మేరకు నెరవేరుస్తుందో చూడాలి.



# స్టార్ క్యాస్టింగ్ ను వృధా చేశారుగా!

నెట్‌ఫ్లిక్స్ లో టెస్ట్ అనే సినిమా రిలీజైన సంగతి తెలిసిందే. మాధవన్, సిద్ధార్థ్, నయనతార, మీరా జాస్మిన్ లాంటి భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా రిలీజ్ కు ముందు సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. కానీ ఇప్పుడా సినిమాకు ఆడియన్స్ నుంచి ఆశించిన ఫలితం రావడం లేదు. టెస్ట్ చూసిన ఏ ఒక్కరూ సినిమాపై సంతృప్తిగా లేరు. అంత భారీ క్యాస్టింగ్ ను పెట్టుకుని ఇలాంటి సినిమానా తీసేది అని టెస్ట్ చూసిన ప్రతీ ఒక్కరూ పెదవి విరుస్తున్నారు. రిలీజ్ కు ముందు ఈ సినిమాకు మేకర్స్ భారీగా ప్రమోషన్స్ కూడా చేయలేదు. సినిమా రిలీజయ్యాక మౌత్ టాక్ తోనే టెస్ట్ వండర్స్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ భావించారు. మేకర్స్ ఊహించిన వండర్స్ చేయకపోగా ఆడియన్స్ ఈ మూవీ చూశాక అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతారతో పాటూ మరో ఇద్దరు టాలెంటెడ్ యాక్టర్లు ఉన్నారు. ఎంత మంచి స్టార్ క్యాస్టింగ్ ఉన్నప్పటికీ సినిమాలో కంటెంట్ లేకపోతే ఈ రోజుల్లో ఆడియన్స్ సినిమా చూసే పరిస్థితులు లేవు. గతంలో మాధవన్- సిద్ధార్థ్ కలయికలో రంగ్ దే బసంతి సినిమా వచ్చింది. ఆ సినిమా సూపర్ హిట్ గా నిలవడంతో పాటూ కల్ట్ స్టేటస్ ను కూడా దక్కించుకోవడంతో టెస్ట్ కూడా అలాంటి మ్యాజిక్ ఏదైనా చేస్తుందని అందరూ ఆశించారు. కానీ అదేమీ జరగలేదు. నటీనటుల పెర్ఫార్మెన్స్ ఎంత బావున్నప్పటికీ మంచి కథ, కథనం లేకపోతే ఆడియన్స్ సినిమాను చూడలేరు. దానికి తోడు కథ సడెన్ గా ఎందుకు ఎండ్ అవుతుందో అర్థం అవదు. ఇలా




ఒకటి కాదు, టెస్ట్ చూశాక ఒక్కొక్కరు ఒక్కో కామెంట్ చేస్తూ సినిమాపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నటీనటులు ఎంత కష్టపడి సినిమాను పైకి లేపుదామన్నా రైటింగ్ సరిగా లేనప్పుడు వాళ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. సినిమాకు టెస్ట్ అని మంచి పేరే పెట్టారు కాకపోతే ఆ టెస్ట్ సినిమా చూసిన ఆడియన్స్ సహనానికి అని నెటిజన్లు సినిమాపై కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా టెస్ట్ మూవీ మంచి స్టార్ క్యాస్ట్ ను వేస్ట్ చేసిందనేది మాత్రం ఒప్పుకోవాల్సిన వాస్తవం.

# ఇలాంటి వాదనలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు



లాపాటా లేడీస్ .. 2025- ఆస్కార్ బరిలో పోటీకి నిలిచిన చిత్రమిది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ సతీమణి, ప్రముఖ దర్శకురాలు కిరణ్ రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆస్కార్ బరిలో విన్ కొట్టకపోయినా ఈ సినిమా మీడియాలో పెద్ద చర్చగా మారింది. గత కొద్దిరోజులుగా ఈ సినిమా కథాంశాన్ని ఓ అరబిక్ చిత్రం నుంచి కాపీ కొట్టారని ప్రచారం సాగుతోంది. అందుకు సంబంధించిన ఓ వీడియో కూడా వైరల్ అయింది. తాజాగా ఈ ఆరోపణలను లాపాటా లేడీస్ రచయిత బిప్లాబ్ గోస్వామి కొట్టి పారేసారు. ఈ సినిమా కథ, సంభాషణలు, పాత్రలు, సన్నివేశాలు అన్నీ సంవత్సరాల తరబడి పరిశోధించి నిజాయితీగా రాసుకున్న తర్వాతే పుట్టాయని గోస్వామి అన్నారు. ఇటీవలి కాపీరైట్ ఆరోపణలను ఆయన గట్టిగా ఖండించారు. ఈ చిత్రం 2019 అరబిక్ షార్ట్ ఫిల్మ్ బుర్కా సిటీతో పోలికలను కలిగి ఉందనే వాదనలను కొట్టి పడేసారు. గోస్వామి తన స్క్రిప్ట్ కు సంబంధించిన డాక్యుమెంట్ రుజువును సమర్పించారు. వివాదం తలెత్తడానికి కొన్ని సంవత్సరాల ముందే ఈ కథను రూపొందించి, రచయితల సంఘంలో రిజిస్టర్ చేసామని చెప్పారు. ఆస్కార్ బరిలో పోటీపడిన 'లాపాటా లేడీస్' వీడియోని, బుర్కా సిటీ సన్నివేశాలతో పోల్చుతూ..సోషల్ మీడియాలో ఒక క్లిప్ వైరల అయ్యాక అసలు వివాదం మొదలైంది. రెండు కథలు కూడా బురఖా ధరించడం వల్ల వధువులు మారిపోవడం అనే కాన్సెప్టును ఎంచుకోవడంతో సారూప్యతల్ని చూసారు. కొందరు నెటిజనులు 'లాపాటా లేడీస్' చిత్రాన్ని ఒరిజినల్ మూవీ కాదని ఆస్కార్స్ కి పోటీపడటం సరికాదని మూవీ విశ్వసనీయతను ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఒక లేఖలో రచయిత గోస్వామి ఆరోపణలను నేరుగా ఖండించారు. "మా కథ, పాత్రలు, సంభాషణలు 100 శాతం ఒరిజినల్" అని రాశారు. లాపాటా లేడీస్ స్క్రీన్‌ప్లే చాలా సంవత్సరాల సమయం తీసుకుని అభివృద్ధి చేసాము. 3 జూలై 2014న 'టూ బ్రైడ్స్ విత్ ది స్క్రీన్‌రైటర్స్ అసోసియేషన్' అనే వర్కింగ్ టైటిల్ కింద స్క్రిప్ట్ రిజిస్టర్ చేసామని, బుర్కా సిటీ 2019లో విడుదల కావడానికి చాలా కాలం ముందు ఇది జరిగిందని తెలిపారు. తన వాదనను బలపరచుకోవడానికి రచయిత రిజిస్ట్రేషన్ పత్రాలను సాక్ష్యంగా విడుదల చేశారు. కాపీ ఆరోపణలు నిరాధారమైనవి అని అన్నారు. రచయితగా నా ప్రయత్నాలను మాత్రమే కాకుండా, ఈ చిత్రానికి ప్రాణం పోసిన మొత్తం బృందం కృషిని కూడా దెబ్బతీస్తున్నారని అన్నారు. 'లాపాటా లేడీస్'లోని ప్రత్యేకమైన పాత్రలు, నేపథ్యం వగైరా బుర్కా సిటీతో పోలిస్తే భిన్నంగా ఉన్నాయని హైలైట్ చేశారు.

# ఎయిర్ పోర్ట్ లో అక్కినేని కొత్త కపుల్.. స్పెషల్ టూర్?



టాలీవుడ్ ప్రముఖ కాంపౌండ్ అక్కినేని ఫ్యామిలీలో వరుసగా పెళ్లి బాజాలు మోగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది చివర్లో నాగచైతన్య, శోభిత వివాహం ఘనంగా జరగ్గా.. ఇప్పుడు అఖిల్ పెళ్లి త్వరలోనే జరగనుంది. కొద్ది రోజుల క్రితం జైనాబ్ రవ్జీతో అఖిల్ నిశ్చితార్థం జరిగినట్లు అక్కినేని ఫ్యామిలీ మెంబర్స్ నెట్టింట ప్రకటించారు. కానీ అఖిల్ పెళ్లి డేట్ అనౌన్స్మెంట్ ఇంకా రాలేదు. 2025లోనే జరుగుతుందని నాగార్జున చెప్పినా.. తేదీ విషయంలో క్లారిటీ ఇవ్వలేదు. దీంతో మ్యారేజ్ మూమెంట్స్ చూసేందుకు అక్కినేని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అయితే ఎంగేజ్మెంట్ కు చెందినవి కాకుండా అప్పుడప్పుడు కాబోయే భార్యతో అఖిల్ పిక్స్.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో జంటగా అఖిల్, జైనాబ్ రవ్జీ కలిసి కనిపించారు. మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో ఉన్న ఇద్దరూ.. ఒకరి చేయి మరొకరు పట్టుకుని నడుస్తున్న పిక్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. దీంతో పెయిర్ సూపర్ గా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నట్లు కనిపిస్తుందని అంటున్నారు. త్వరలోనే మ్యారేజ్ డేట్ అనౌన్స్ చేస్తారని అంచనా వేస్తున్నారు. పెళ్లి కళ వచ్చేసింది బాలా అంటూ కామెంట్లు పెడుతున్నారు. అదే సమయంలో అఖిల్ బర్త్ డే రేపే. దీంతో కాబోయే భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేషన్స్ జరుపుకునేందుకు అఖిల్ వెళ్లుతున్నారని చెబుతున్నారు. మంచి ప్లేస్ సెలెక్ట్ చేసుకుని ఉంటారని అంటున్నారు. ఇక అఖిల్ కెరీర్ విషయానికొస్తే.. చివరగా ఏజెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా దారుణంగా నిరాశపరిచింది. విమర్శలు కూడా వచ్చాయి. ఏజెంట్ తర్వాత అఖిల్ కొత్త ప్రాజెక్ట్ పై అనౌన్స్మెంట్ ఇప్పటివరకు రాలేదు. కానీ రేపు ఆ సినిమాకు వినరో భాగ్యము విష్ణు కథ ఫేమ్ మురళీ కిషోర్ దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. లెనిన్ అనే టైటిల్ ను ఇప్పటికే ఫిక్స్ చేశారని సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో మూవీ రూపొందనుందని వినికిడి. అయితే అఖిల్ కొత్త మూవీ అప్డేట్ కోసం ఇంకొన్ని గంటలపాటు వెయిట్ చేయాల్సిందే.




# బ్యాంకు డిపాజిట్ అకౌంట్-- నలుగురు నామిని




కోడుమూరు(విజయ సారథి): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో పాలకుర్తి గ్రామంలో మంగళవారం ఆర్థిక, అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి ,కెనరా బ్యాంక్ మేనేజర్ కె .నాగరత్నం ,రిసోర్స్ పర్సన్స్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు మరియు వి ఓ ఏ షబీనా, హబీబాబా ఖాతాదారులు పాల్గొన్నారు. మేనేజర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం, ద్వారా వార్షిక ప్రీమియం 436 రూపాయలు మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం 20 రూపాయలు చెల్లించడం వల్ల ఆక్సిడెంట్ కు రెండు లక్షలు, సాధారణ మరణానికి రెండు లక్షలు లభిస్తాయని తెలిపారు. మీ ప్రాంతంలో అన్క్లెమ్బ్ కాని ఖాతాదారులు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులను చైతన్యం చేస్తూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ,రిజర్వ్ బ్యాంక్ ప్రవేశపెట్టిన పథకాలను పింఛన్ పథకాలను, ఇన్సూరెన్స్ పథకాలను, ముద్ర లోన్ పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్స్ మాట్లాడుతూ, 2014 డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ ను రిజర్వ్ బ్యాంక్ నెలకొల్పింది. పదేళ్లపాటు లావాదేవీలు లేని ఖాతాలోని డబ్బులు డిపాజిట్లు గా పరిగణించి బ్యాంకులో ఆ ఫండ్ బదిలీ చేయాల్సి ఉంటుంది. ఈ డబ్బులు రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక విజ్ఞాన అభివృద్ధికి వినియోగిస్తుంది. ఈ డబ్బును ఖాతాదారులకు తిరిగి ఇవ్వడానికి రిజర్వ్ బ్యాంక్ నిర్ణయాలు తీసుకుంది .బ్యాంకింగ్ నిబంధనలు ప్రకారం ,ప్రతి బ్యాంకు ప్రతి అకౌంట్కు ,నామినేషన్ సౌకర్యం కల్పించారు. ఖాతాదారుడు తన మరణానంతరం తన అకౌంటు లోని డబ్బులు స్వీకరించడానికి ,నామినిగా ఏ వ్యక్తినైనా పేర్కొనవచ్చు. నిరక్షరాసులైన, మైనరైన సరే, ఒక వ్యక్తిని మాత్రమే పేర్కొన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నామినీలను నలుగురు నైనా పెట్టుకోవచ్చు, ఒక్కొక్కరికి పర్సెంట్ ప్రకారము ,లేదా వన్ ,టూ, త్రీ ,ఫోర్ పద్ధతి ప్రకారం నామినీకి ప్రాధాన్యత ఇవ్వచ్చు. అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. ఇద్దరూ లేక ఎక్కువ మంది భాగస్వాములతో, తెరిచే ఖాతాను ఉమ్మడి కాత అంటారు. సాధారణంగా ఉమ్మడి ఖాతాలు బంధువులు లేదా వ్యాపార భాగస్వాములు మధ్య ఉంటాయి. ఏ ఒక్క వ్యక్తి అయినా ఉమ్మడి ఖాతాలో డబ్బులు వేయవచ్చు, తీయవచ్చు, ఉమ్మడి ఖాతాలు తెరవడం సాధారణ ఖాతా వలె ఉంటుంది. చిరునామా రుజువులు అందించాలి. ఉమ్మడి ఖాతాలు భాగస్వామ్యం ఆర్థిక నిర్వహణ అణువుగా పారదర్శకంగా ఉంటాయి. సాధారణంగా భార్య,భర్తలు వ్యాపార భాగ్యస్వాములు సొసైటీ నిర్వహి ఉంటారు. అన్ని బ్యాంకులు నిర్దిష్ట మార్గదర్శాల ప్రకారం కనీసం 10 సంవత్సరాలు పనిచేయని బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస ఫండ్ పథకానికి బదిలీ చేయవలసి ఉంటుంది .ఈ ఫండ్ నుండి రిఫండ్ కోరాలి. అంటే డిపాజిట్ దారుడు తన డిపాజిట్ మొత్తం వడ్డీతో ,సహా క్లైమ్ చేసే హక్కు కలిగి ఉంటాడు .ఈ ఫండ్ స్కీం నిర్వహించుటకు ఇతర సమస్థ లతోపాటు, కర్నూలు జిల్లాలో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ చెందిన స్వచ్ఛంద సేవా సంస్థను ఎంపిక చేసింది. అందులో భాగంగా ఈ సమస్థ వివిధ పట్టణాలలో, గ్రామాలలో, డిపాజిటర్ అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడి చేశారు.

# మల్లవరంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం లో పల్లె పండుగ కార్యక్రమం పండగ వాతావరణం లో కొనసాగుతుంది. మంగళవారం జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విచ్చేయడంతో ముందుగా మల్లవరం సర్పంచ్ యిడుదల అర్జున్ రావు లక్ష్మి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం 25లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్ బాబు, ఘూజింగం సత్తిబాబు, ఎంపీటీసీ మరిసే అరుణ అప్పారావు, ఉప సర్పంచ్ లంక శ్రీను, సత్యం రాజా, మాజీ ఎంపీటీసీ రాజు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ వైస్ చైర్మన్ రాజీవ్, జనసేన నాయకులు జై వీ నాయుడు కుటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆధార్ క్యాంపులో పక్క గ్రామాలపై వివక్షత చూపుతున్న అధికారులు

### అయిన వారికి అరిటాకు, కాని వారికి ఇస్తారాకు"లా ఉంది అధికారుల తీరు

### అధికారుల తీరును నిలదీసిన ప్రజలు




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలోని కామవరం గ్రామ సచివాలయంలో ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నారు. బంటకుంట గ్రామానికి చెందిన కొందరు చిన్నారులు ఫోటో, బయోమెట్రిక్, ఐరిస్, ఆధార్ అప్డేట్ కోసం సోమవారం వెళ్లారు. ఉదయం ఏడు గంటల నుంచి క్యూ లైన్ లో వేచి వున్నారు. అక్కడ పనిచేస్తున్న అధికారి ఉదయం 10:30 గంటలకు కార్యాలయానికి వచ్చారు. కానీ సొంత గ్రామంలో ఉన్న వారికి ఇచ్చిన ప్రాధాన్యత పక్క గ్రామాల వారికి ఇవ్వలేదని బండగుంట గ్రామానికి చెందిన అల్లప్ప నాగేంద్ర హనుమంతు వాపోయారు. పంచాయతీ కార్యదర్శి శివప్ప ఆధార్ సూపర్వైజర్ అండ్ డిజిటల్ అసిస్టెంట్ నరేంద్రలను వారు ప్రశ్నించగా ,మాకు ఇష్టం వచ్చినట్లు చేస్తాం ఎక్కువగా మాట్లాడితే పక్క గ్రామాల వారికి చేయం నీకు దిక్కున చోటు చెప్పుకోండి అంటూ అధికారుల అనడంతో ప్రజలు విస్తు పోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ క్యాంపు సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్ని గ్రామాల ప్రజలకు ఆధార్ అప్డేట్ కు అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం

### సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష




కర్నూలు(విజయ సారథి):గత కొద్ది రోజులుగా దేశంలో చూస్తున్న పరిణామాలు చూస్తుంటే దేశంలో ప్రజలకు మత కలహాలను రెచ్చగొట్టి హిందువులను వేరుగా, క్రిస్టియన్ వేరుగా ముస్లింలు వేరుగా విభజించి పాలించే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందనీ కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిలాని భాషా మాట్లాడుతూ ప్రజలు కలిసికట్టుగా ఉంటే చూడలేక ఎన్నికల్లో ఓటు బ్యాంకు కొట్టేలా ముస్లింల మీద మేము అరాచకాలు చేస్తాం అంటే హిందువులు అంత ఏకమవుతారని మాకు హిందువుల ఓట్లు మాత్రమే కావాలి అని మాకు దళితుల ఓట్లు కానీ ముస్లింల ఓట్లు కానీ మాకు అవసరం లేదు ముస్లిం మైనారిటీ తక్కువ సంఖ్యలో ఉన్నారు అనే విధంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు పరిణామాలు చూస్తుంటే ముస్లిం మైనారిటీలకు భారతదేశంలో రక్షణ లేదు అని అర్థమవుతుందనీ 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ దేశంలో అన్ని కులాల మతాలు ప్రశాంతంగా సుఖ సంతోషాలతో ఉన్నారనీ ఈరోజు అభద్రతభావంతో మాకు ఏమి జరుగుతుందో దేవాలయాలు, మా మసీదులు ఏమవుతాయో, మా చర్చిలకు ఎటువంటి రక్షణ లేదే దీని వెనుక ప్రజలంతా ఆలోచన చేసి విధంగా వారి ఆలోచనలను డైవర్ట్ చేస్తున్నారు. ఈరోజు ఇది గమనించిన తరువాత కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన తర్వాత కూడా ముస్లిం సోదరుల మధ్యలోనే కూటమి ప్రభుత్వం కొంతమంది ముస్లిం లతో వక్స్ బోర్డ్ బిల్లులకు అనుకూలంగా మాట్లాడిస్తున్నారు. కొంతమంది ముస్లిం సోదరులు వైయస్సార్ సి పి నుంచి దొంగ వాక్యాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముస్లింలు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ప్రయత్నాలు చేపట్టడం నిరసనలు చేపట్టడం చేస్తున్నారు. అయ్యా జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్ లో మీరు తీసుకున్న నిర్ణయాలు ఏంటి లోక్ సభలో వ్యతిరేకంగా ఓటు వేసి రాజ్యసభలో వాళ్లకు అనుకూలంగా ఓటు వేస్తారా అంటే లోక్ సభ లో మీకు ఎలాగో పర్సంటేజ్ ఉంది మా అవసరం లేదు అని, ఒప్పందం చేసుకొని రాజ్యసభలో మీకు తక్కువ సంఖ్య ఉంది కాబట్టి మీకు సహాయం చేస్తాం అని మాపై కేసులు లేకుండా చేయండి అని మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి ఇప్పటికే కూటమి ప్రభుత్వం రోజుకు ఒకరిని మమ్మల్ని జైలుకు పంపుతున్నారని మా మనుగడ కష్టంగా ఉంది ఆంధ్ర రాష్ట్రంలో మాపై జాలి తలచండి అని ఇన్ డైరెక్ట్ గా చూపు తున్నారా మీరు బిజెపి ప్రభుత్వానికి భయపడి అయ్యా జగన్మోహన్ రెడ్డి ఇంత నీచమైన రాజకీయం చేయాల్సిన అవసరం ఏముంది దయచేసి మారండి ముస్లింలు అంతా ఒకటి ఈ దేశంలో ఎవరైనా వక్స్ బోర్డ్ గురించి వ్యతిరేకంగానే మాట్లాడుతారు. ఎవరో మీకు అనుకూలంగా మీరు ఇచ్చే పదవులు మీరు ఇచ్చే డబ్బులకు ఆశపడి కొంతమంది మీకు అనుకూలంగా మాట్లాడిండొచ్చు కానీ ఏ ముస్లిం సోదరుడు కానీ ఎన్ ఆర్ సి, సి ఈ ఈ, ఆర్టికల్ 370 అయితే నేమి ఈరోజు జరుగుతున్న వక్స్ బోర్డ్ అయితేనేమి మాకు ఈ దేశ సంపదలను కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తూ దాంట్లో మీ ప్రజలకు 1% 2% ఎర్రలు వేస్తూ రెండు రూపాయలకు కిలో బియ్యం అని, అమ్మ ఒడి అని రైతు బంధువు అని నిరుద్యోగ సమస్యలను ఆలోచించకుండా మహిళలకు ఉపాధి రక్షణ లేకుండా బిజినెస్లను డెవలప్ కాకుండా జిడిపి తగ్గుతుంది దాని గురించి ఆలోచించ కుండా ఈ దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ప్రజలు అల్లాడి పోతున్నారు సమస్యల గురించి ఆలోచించకుండా మమ్మల్ని మసీదుల చుట్టూ, దేవాలయాలు చుట్టూ, చర్చిల చుట్టూ మా ఆలోచన డైవర్ట్ చేసుకుంటూ రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సభాముఖంగా అడుగుతున్నాం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చెప్పారు ఈ దేశంలో ముస్లిమ్స్ బై ఛాన్స్ బై ఛాయిస్ అని మీ అంతా ఇష్టపడే ఉన్నా ఇక్కడ మీరు ముస్లింలను క్రిస్టియన్లను ఈ విధంగా ఈ దేశం నుండి పారత్రోలాలని చూస్తున్నారా ఇదేనా మీరు చేయాల్సింది మేము అంతా ఐక్యతతోనే ఉన్నాం కదా మా మధ్య ఎందుకు చిచ్చులు పెడుతున్నారు. వారికి మాకు సరిప మీరు ఎందుకు మా మధ్యలో లేని ఆలోచన తెచ్చి మా మధ్య గొడవలు సృష్టించి ప్రయత్నం చేయాలి అని రెచ్చగొట్టే విధంగా చేసి ఇది ఎంతవరకు సబబు ముస్లిం సమాజం ఎప్పటికీ క్షమించదు అని జిలాని భాష అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కాంగ్రెస్ నాయకులు ఈ లాజరస్, అబ్దుల్ హై, షేక్ మాలిక్, ఆర్ ప్రతాప్, వశీ భాష మొదలగువారు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు


.రాజమహేంద్రవరం(విజయ సారథి):భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకు రెండోవ సారి ఎమ్మెల్సీ గా నియమితులైన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. మంగళవారం గోకవరం తంటికొండ రోడ్డులోని బీజేపీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. వీలంకపల్లి, గుమ్మాల దొడ్డి బావోజీపేట మీదగా కోరుకొండ చేరుకుంది. అక్కడ నుంచి బూరుగుపూడి, గాడాల మీదగా రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ చేరుకుంది. కోటిపల్లి బస్టాండ్ నుంచి ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి కంబాల శ్రీనివాసరావు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ శ్యామల థియేటర్, స్టేడియం రోడ్డు, జాంపేట, దేవి చౌక్, కంబాల చెరువు, వై. జంక్షన్ మీదగా మంజీరా హోటల్ కు చేరుకుంది. మంజీరా హోటల్లో సోము వీర్రాజుకి, కేంద్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, అభినందన సభ, ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ సోము వీర్రాజు గత 40 సంవత్సరాల నుంచి పార్టీకి ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు గుర్తించిన అధిష్టానం రెండోసారి ఎమ్మెల్సీగా ఎంపిక చేసిందన్నారు. తాను పార్టీలో జాయిన్ అవ్వక ముందే సుమారు 35,000 వేలు సభ్యత్వాలు చేయించడం జరిగిందన్నారు. నాకు సోము వీర్రాజు మార్గదర్శకుడన్నారు ఆయన అడుగుజాడల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సోము వీర్రాజుకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, నాయకులు దాసరి ధర్మరాజు బత్తుల నానాజీ, రావిపాటి గోవిందు, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, పసల గణేష్, పచ్చారి నరసింహమూర్తి, వీరాంజనేయులు, కంబాల త్రిమూర్తులు, కర్రీ బండి వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో యువత తదితరులు పాల్గొన్నారు.



# పిఎంఎజివై ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించండి

### ప్రజా అవసరాల మేరకు కృషి చేయండి:

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు 19 గ్రామాలు ఎంపిక చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికల రూపొందించాలని సంబంధిత అధికారులు, సర్పంచ్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన 19 గ్రామాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గతంలో సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన క్రింద గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత పార్లమెంటు సభ్యులు వారి పదవి కాలంలో ఒక్కొక్క గ్రామాన్ని తీసుకొని అభివృద్ధి చేసేవారన్నారు. ఇందుకు అనుబంధంగా ఈ పథకాన్ని ఇంకా ప్రధానంగా ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి వారిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోదనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబంగ్లా మండలంలోని పి.గణపురం, నంద్యాల మండలంలోని రాయమల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబులూరు, వెలుగోడు మండలంలోని అదుల్లపురం, గోస్పాడు మండలంలోని సంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గొల్లగుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరిదిన్నె, మహానంది మండలంలోని తమ్మడపల్లి, మసీదుపురం, పాములపాడు మండలంలోని వేంపెంట, మిడ్తూరు మండలంలోని అలగనూరు, చెరుకుచెర్ల, ఆత్మకూరు మండలంలోని వడ్లరామపురం, ఆళ్లగడ్డ మండలంలోని పాతకందూర్ గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన క్రింద ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల అభివృద్ధి కోసం 20 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా అడ్మిన్ కాస్ట్ పరంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దానికి ఎక్కువ శాతం సిసి రోడ్లు, బిటి రోడ్లకే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా చదివిన వారు ఎంతో మంది ఉన్నాయని వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయవచ్చున్నారు. సోలార్ ఫలకల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నుండి నీరు తీసుకోవచ్చు అని, గ్రామాల్లో చాలా వరకు స్మశాన వాటికలో అభివృద్ధి చేసి వీధి దీపాలు, స్నానపు గదులు, పూల మొక్కల పెంచొచ్చున్నారు. గ్రామాల్లో అందరీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ పరంగా గ్రామ పంచాయతీ ఒక డ్రోన్ కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చు లాంటి అంశాల ద్వారా గ్రామ అభివృద్ధి ప్లాన్ తయారు చేసేలా ఉండాలని జిల్లా కలెక్టర్ గ్రామ సర్పంచులకు, ఎంపిడిఓలకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలన్నారు.గ్రామాల్లో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడే వారి కోసం కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయవచ్చున్నారు. గ్రామ ఖర్చును తగ్గించు గ్రామ ఆదాయాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి రోడ్లు ఉపాధి హామీ పనుల ద్వారా ఇంకా ఐదు వందల కోట్లకు అనుమతులు ఇవ్వడానికి కలెక్టర్ కు అవకాశం ఉంటుందని అందుకు సిసి రోడ్లు, బిటి రోడ్లు కాకుండా గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ ఉన్న ప్రతి ఇంటి పైన సోలార్ ఫలకల ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కిలో వాట్ కు 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులు రుణం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్ల, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, పంచాయతీ సెక్రటరీ ఇళ్లపై ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పాడి పశువులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి బయో గ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గ్రామ సర్పంచులకు వివరించారు.

# కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, దేశములతో నేరాలకు చెక్ పెట్టేందుకు డ్రోన్స్ ఉపయోగిస్తున్న కాకినాడ జిల్లా పోలీసులు

కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లాలో పట్టణ ,గ్రామాల శివార్లలోని సునిశిత ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్న కాకినాడ జిల్లా పోలీసులు× జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈరోజు సాయంత్రం కాకినాడ పట్టణ ప్రాంతంలో భానుగుడి జంక్షన్, రైల్వే స్టేషన్, బాలాజీ చెరువు సెంటర్ మరియు కాకినాడ పోర్టు పరిసర ప్రాంతాల్లో డ్రోన్స్ ద్వారా నిఘా పెట్టారు.

# జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావాలి

కర్నూలు(విజయ సారథి):జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఇంజనీర్లను, ఏజెన్సీ లను అధికారులను ఆదేశించారు.మంగళవారం పత్తికొండ సమీపంలో 119 కి .మీ నుండి 114 కి. మీ వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతి పై అధికారులు, ఏజెన్సీ ల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ అన్నారు.స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించారన్నారు.2014 - 19 లో నారా చంద్రబాబు నాయుడు 5 వేల కోట్ల రూపాయల నిధుల ను హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయించారన్నారు.2019 సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో వారు కనీసం 500 కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెట్టలేదన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు లలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చేర్చడం జరిగిందన్నారు.మొన్న బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఏ ప్రాజెక్ట్ కి కేటాయించని విధంగా 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే క్లియర్ చేసే విధంగా బడ్జెట్ లో నిధులను కేటాయించడం జరిగిందన్నారు.హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు. అందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను 9 ప్యాకేజీ లుగా విభజించడం జరిగిందన్నారు. 0 నుండి 88 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 88 నుండి 216 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 216 నుండి 400 కిలోమీటర్ల వరకు 5 ప్యాకేజ్లు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75 కిలోమీటర్ల వరకు 2 ప్యాకేజ్ లు మొత్తం 9 ప్యాకేజీ లుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నీరు అందించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీ ల మీద ఉందన్నారు.ఈ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 10 రోజులకు ఒకసారి సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు.అదే విధంగా తాము కూడా ప్రతి వారం అధికారులతో నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. 2025 సంవత్సరం జూన్ 10వ తేది నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనులు పూర్తి చేయాలని ర ముఖ్యమంత్రి నిర్దేశించారని, అందువల్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్యాకేజీ ల వారీగా ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు.త్వరితగతిన ఎర్త్ వర్క్ పూర్తిచేసి లైనింగ్ పనులను ప్రారంభించాలని మంత్రి ఇంజనీర్లను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. తగినన్ని యంత్రాలను ఏర్పాటుచేసి పనులు వేగంగా అయ్యేలా చూడాలన్నారు.తగిన బడ్జెట్ కేటాయించాం.ముఖ్యమంత్రి త్వరగా పూర్తి చేయాలని తాపత్రయ పడుతున్నారు. పనులు చేయడంలో జాప్యం చేస్తే ఎలా.నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి అధికారులను హెచ్చరించారు.ఏవైనా పర్మిషన్ లకు సంబంధించి సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అధికారులకు సూచించారు..మరో వారంలో మళ్లీ ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని, అంతలోపు గణనీయంగా ప్రోగ్రెస్ చూపించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.జూన్ 10 లోపు పనులను పూర్తి చేసి కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ చీఫ్ ఇంజనీర్ నాగరాజు,వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు తుగ్గలి నాగేంద్ర,విష్ణువర్ధన్ రెడి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కి బడ్జెట్ కేటాయించని విధంగా హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కు రూ. 3,240 కోట్ల బడ్జెట్ కేటాయింపు
### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



## నూతన బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి విరాళం...




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో నూతన శ్రీ జగ జ్యోతి బసవేశ్వర విగ్రహానికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి 25 వేల రూపాయలు విరాళం అందజేశారని వైసిపి నాయకులు మర్రి గౌడ్, ఈశప్ప గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు వారి వంతుగా విరాళం అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరికి సదా శ్రీ జగ జ్యోతి బసవేశ్వర ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని తెలిపారు. అనంతరం వీరికి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. అదేవిధంగా శ్రీ జగ జ్యోతి బసవేశ్వర చిత్ర పటాన్ని జ్ఞాపకాన్ని అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కు భీమ కుటుంబానికి, మరియు వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వల్లూరు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం !

### హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జిల్లా కలెక్టర్ సహకారం అభినందనీయం - ఎమ్మెల్యే

పొద్దుటూరు(విజయ సారథి):ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి.. అన్ని రకాల మెరుగైన వైద్యసేవలను ప్రజలకు చేరువ చేస్తామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో హెచ్ డిసి కో చైర్మన్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అద్యక్షతన ఏర్పాటైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి.. హెచ్ డిసి చైర్మన్, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ×× అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా.. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ముందుకెళుతోందన్నారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పేషంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో.. వైద్యులు, స్టాఫ్ నర్సులు బాగా శ్రమిస్తున్నారనే. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, ఐఎమ్ఏ అధికారులు ఆసుపత్రి అభివృద్ధికి తమవంతు ప్రత్యేక సహకారం అందించడం అభినందనీయం అన్నారు. స్థానిక నాయకులతో పాటు పలువురు సేవా దృక్పథం ఉన్న వారు ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు సాయం చేయడం జరుగుతోందని ఈ విషయం అభినందనీయం అన్నారు. ఈ ఆసుపత్రిలో వైద్యం తీసుకుని వెళ్లిన వారు కూడా ఆసుపత్రి అభివృద్ధికి తమవంతు సాయం అందించిన వారు కూడా చాలామంది ఉన్నారన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పి4 విధానాన్ని మన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా ఫాలో అయితే.. మంచి ఫలితాలను సాధించగలమన్నారు. ఆసుపత్రిలో పరికరాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడం జరుగుతుందన్నారు. వివిధ విభాగాలలో కొరత ఉన్న సిబ్బందిని భర్తీ చేస్తామన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నేనున్నానంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వారు చొరవ తీసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు.×× ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఆ దిశగానే.. జిల్లా అధికార యంత్రాంగం, ఆసుపత్రి సిబ్బంది, ఐఎమ్ఏ అధికారులు కృషి చేస్తున్నందుకు భినందనలు అన్నారు. ఆసుపత్రికి కావలసిన సరిపడా మందులు, అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు జిల్లా కలెక్టర్ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆయన ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి అవసరం ఉందన్నారు. రాహులకు అందించే ఆహారం ఆరోగ్యకరంగా, రుచికరంగా అందించేలా శ్రద్ధ వహించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మెరుగు పరుస్తామని అన్నారు.తల్లి కడుపులో పడ్డప్పటి నుండి.. బిడ్డ పుట్టి బాగా చదివి ప్రయోజకులు అయ్యేంత వరకు... రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తోందన్నారు. వైద్యం, విద్య పైన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలను రోగులకు అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సహాయ సహకారాలు, సంక్షేమ ఫలాలను అందిస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆనంద్ బాబు, ఏపీఎమ్ఎస్ఐడిసి డిఈ నాగవెంకటేశ్వర్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు, స్థానిక యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వయోజన విద్యా కేంద్రం ప్రారంభం




శ్రీకాకుళం(విజయ సారథి):ఆముదలవలస పట్టణంలో అరుణోదయ స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియా లిట్రసి ట్రస్ట్ చెన్నై వారి సహకారంతో నిర్వహిస్తున్నటువంటి వయోజన విద్యా కేంద్రము మున్సిపాలిటీలో మొదటి వార్డు తిమ్మాపురం ఎన్టీఆర్ కాలనీలో సంపత్ రావు మురళి గారి మాజీ కౌన్సిలర్ గా గారు, ఐ జ నాయుడు కాలనీ 14వ వార్డులో కూన చిన్నమ్ముడు గారు మాజీ కౌన్సిలర్ గారు ముఖ్య అతిథి లు ద్వారా ప్రారంభించబ డినది ఈ సందర్భ ంగా అధ్యక్షత వహించినటు వంటి సంస్థ ఫౌండర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో పేదరిక నిర్మూలం ఆర్థిక పురోభివృద్ధి స్వయం ఉపాధి మంచి సమాజ నిర్మాణానికి పరివ ర్తనకు దోహదపడుతుందని ఈ వయోజన విద్యా కేంద్రాలను ప్రతి ఒక్క వయోజనులు సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు వయోజనులు మెటీరియల్ అందజేశారు స్థానిక టీచర్స్ ప్రేమకుమారి ధనలక్ష్మి గొంచర్ల పద్మ చందు గౌతమ్ అనంతు ప్రాజెక్టర్ ఆఫీసర్ కేసర్ అప్పుల రాజు స్థానికులు మొదలు పాల్గొన్నారు

## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి:మంత్రి అచ్చం నాయుడు

శ్రీకాకుళం(విజయ సారథి):అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందనీ తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు అభివృద్ధి ప్రతి జిల్లాలో పూర్తిస్థాయిలో జరిగాయని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచామని అన్నారు. గత ప్రభుత్వంలో అన్ని శాఖల్లో నిధులు నీరుగారిపోయాయని, అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయోగాలు పడవలసి వస్తుందనీ ఎన్ని ఇబ్బందికర పరిస్థితులు వచ్చిన వాటిని ఎదుర్కొని రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నియోజకవర్గ శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని, ఇరిగేషన్ పనులు సిసి రోడ్ లు డ్రైనేజీ వ్యవస్థలు మరమ్మతులు చేయించామని కొత్తగా పనులు చేయించామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దీర్ఘాలకు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ ముఖంగా మంత్రికి తెలిపారు.ఖఎజ లో గల ఇఇ జూనీబబి అప్పటి ప్రభుత్వం షిఫ్ట్ చేసినట్లు సభ దృష్టికి తెచ్చారు అన్ని శాఖలను సమన్వయపరిచి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని మరింత ముందుకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ప్రియా విజయసాయిరాజ్ , కలెక్టర్ , జిల్లా శాసన7 సభ్యులు, ఎంపీపి లు జడ్పిటిసిలు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## విడపనకల్లులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### .ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



ఉరవకొండ(విజయ సారథి): నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ ఎస్ఆర్బిఐ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేస్వామి, జిల్లా పరిషత్ సిఈఓ రామచంద్రారెడ్డి, డిఎల్డిఓ విజయలక్ష్మి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సర్వే ఎడి రూప్లనాయక్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎంపిడిఓ షకీలాబేగం, ఇంచార్జి తహసీల్దార్ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవరంలో గ్రామంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు.

కాకినాడ(విజయ సారథి):నాన్ జోన్ లోని ఆక్వా చెరువులను జోన్ చేర్చుటకు ఆక్వాజోన్ గ్రామసభలు నిర్వాహంచటం జరిగిందన్నారు. మంగళవారం ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామం లో ఆక్వా జోన్ గ్రామ సభ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రవరం గ్రామ సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు , గ్రామ టిడిపి నాయకులు బస్వా మహాలక్ష్మి ప్రసాద్ , మైరాల కనకరాజు మరియు వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శి వర్మ వివిధ శాఖలా సిబ్బంది ఆక్వా రైతులు, మత్స్య శాఖ సిబ్బంది జె. సునీత మరియు తదితరులు పాల్గొన్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com